జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 12 సంచిక 101 విశాఖపట్నం | శనివారం 26 డిసెంబర్ 2020 | 8 పేజీలు | వెల : 5.00


## కొత్త వ్యవసాయ చట్టాలతో రైతులకు నష్టం జరగదు

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (ప్రజాపాలన) :** కొత్త వ్యవసాయ చట్టాల వల్ల రైతులకు నష్టం జరిగే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఒప్పంద వ్యవసాయంపై కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. తమ పాలనలో దళారీ వ్యవస్థకు చోటు లేదని వ్యాఖ్యానించారు. రైతుల జీవితాలతో ఆడుకోవద్దని విజ్ఞప్తి చేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ వ్యవసాయ సంస్కరణలకు ఆద్యుడని తెలిపారు. 'కిసాన్ కల్యాణ్ సమ్మేళన్' పేరిట మధ్యప్రదేశ్‌లో జరిగిన కార్యక్రమంలో మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సాగు చట్టాలను వ్యతిరేకిస్తున్న విపక్షాలపై మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రైతు చట్టాలపై తొలుత రైతులకు కొన్ని ఆందోళనలు ఉండేవని మోదీ అన్నారు. రాజకీయ పార్టీలు మధ్యలో ప్రవేశించి సంబంధంలేని డిమాండ్లను వాటిలో చేర్చారని విమర్శించారు. ప్రజలు తిరస్కరించిన నేతలు ప్రచారం కోసం పాకులాడుతున్నారని ధ్వజమెత్తారు. భూ కబ్జాల పేరిట వార్తల్లో నిలిచిన వ్యక్తులు.. రైతుల భూమిపై ఆందోళన వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సైద్ధాంతికంగా విభేదించే పార్టీలతో సైతం చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాల విధానాల వల్ల 80శాతం మంది పేద రైతులు మరింత పేదరికంలోకి కూరుకుపోయారని మోదీ తెలిపారు. అందువల్లే వ్యవసాయ రంగంలో సంస్కరణలు చేపట్టాల్సి వస్తోందని అన్నారు. తమ హయాంలో కనీస మద్దతు ధరను అనేక పంటలకు విస్తరించామని తెలిపారు. ఫలితంగా రికార్డు స్థాయిలో

మిగతా 2లో..

## 15 రోజుల పాటు ఇళ్ల పండగ

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

### ఇళ్ల నిర్మాణం ద్వారా కోటి మందికి మేలు

### 30 లక్షలకు పైగా ఇళ్ల పట్టాల పంపిణీ



**సూర్య ప్రతినిధి - కొమరగిరి**

సొంతిల్లు లేని పేదల కష్టాలను పాదయాత్రలో కళ్లారా చూశానని, ఆ కారణం చేతనే ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. పేదల సొంతింటి కల నెరవేరుస్తానని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలోనే ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం జగన్ తెలిపారు. దీనిలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా కొమరగిరిలో ఇళ్లు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం జగన్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. ఈ పథకం కింద మొదటి దశలో 15 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం చేపట్టనుండగా రెండు దశల్లో 28 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం ఉచితంగా పూర్తి చేసిస్తామని చెప్పారు. 175 నియోజకవర్గాల్లో నేటి నుంచి 15 రోజుల పాటు పండగలా పట్టాల పంపిణీ చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికిపైగా అక్కాచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. వైకుంఠ ఏకాదశి, క్రిస్మస్ పర్వదినాన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం? ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.

**పేదల కష్టాలను కళ్లారా చూశాను**

పాదయాత్రలో పేదల కష్టాలు దగ్గరుండి చూశానని, సొంతిల్లు లేని వారి కష్టాలను కళ్లారా చూశానని సీఎం వైఎస్ జగన్ అన్నారు. ఐదేళ్లలో 30.75 లక్షల మందికి ఇళ్లు కట్టిస్తామన్నారు. దీనివల్ల దాదాపు కోటి 24 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుందని వ్యాఖ్యానించారు. కుల, మత, రాజకీయాలకతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు మొక్కుబడిగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించిందని, మన ప్రభుత్వం కొత్త గ్రామాలను నిర్మించబోతుందన్నారు. ఇవాళ ఇళ్లు మాత్రమే కాకుండా ఊర్లు కడుతున్నామని చెప్పారు.

**పేదల కోసం సుప్రీం కోర్టులో పోరాడుతాం**

"అమరావతిలో 54వేల మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తామంటే సామాజిక అసమతుల్యం వస్తుందంటూ టీడీపీ కోర్టుకెళ్లింది. చంద్రబాబు, అనుచరుల పిటిషన్ల వల్ల 10% ఇళ్ల పట్టాల పంపిణీ నిలిచిపోయింది. నిన్న కూడా హైకోర్టులో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీపై పిల్ దాఖలు చేశారు. పేదల ఇళ్ల పట్టాల పంపిణీ కోసం ప్రభుత్వం సుప్రీం కోర్టులో పోరాడుతుంది. త్వరలోనే అడ్డంకులన్నీ తొలగిపోతాయి. ఒక కులం ఉండకూడదని ఎవరైనా అంటారా? అందరూ కలిసి ఉండలేనప్పుడు అది రాజధాని ఎలా అవుతుంది? అందరికీ చోటు ఉంటేనే అది సమాజం అవుతుంది. అందరికీ మంచి చేస్తేనే అది ప్రభుత్వం

మిగతా 2లో..

## రజినీకాంత్ ఆరోగ్యం నిలకడగా ఉంది

### హెల్త్ బులెటిన్ విడుదల చేసిన అపోలో వైద్యులు



**హైదరాబాద్, డిసెంబర్ 25 (ప్రజాపాలన) :** సూపర్ స్టార్ రజినీకాంత్ ఆరోగ్యంపై హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రి యాజమాన్యం హెల్త్ బులెటిన్ రిలీజ్ చేసింది. 'రజినీకాంత్ ఆరోగ్యం, ఆయన బ్లడ్ ప్రెజర్‌కు సంబంధించి అందుతున్న వైద్యంపై క్లోజ్‌గా మానిటర్ చేస్తున్నాం. చాలా జాగ్రత్తగా గమనిస్తున్నాం. ఆయన ఈ రోజు రాత్రి కూడా ఆస్పత్రిలోనే ఉంటారు. రేపు మరికొంత పరిశీలించాలి. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. విశ్రాంతి తీసుకుంటున్నారు. రజినీకాంత్ కుటుంబసభ్యులు, డాక్టర్లు అందరూ ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం. అభిమానులు, ఆత్మీయులు ఎవరూ ఆస్పత్రికి రావొద్దు. ఆస్పత్రి వద్ద విజిటర్స్ ఎవరినీ అనుమతించడం లేదు. రజినీకాంత్ కుమార్తె కూడా ఆయనతో ఉన్నారు.' అని ఆస్పత్రి యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. మరోవైపు తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ అపోలో ఆస్పత్రికి ఫోన్ చేసి రజినీకాంత్ ఆరోగ్యంపై వాకబు చేశారు. డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రజినీకాంత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సూపర్ స్టార్ రజినీకాంత్ ఈ రోజు ఉదయం 9 గంటలకు అపోలో ఆస్పత్రికి వెళ్లారు. హై బీపీ రావడంతో

మిగతా 2లో..

## 21ఏళ్ల వయస్సులో మేయర్‌గా ఆర్యా రాజేంద్రన్



**తిరువనంతపురం, డిసెంబర్ 25 (ప్రజాపాలన) :** అతి పిన్న వయసులోనే ఆమె కేరళలోని తిరువనంతపురం నగరానికి మేయర్ కానున్నారు. ఇరవై ఒక్క ఏళ్ల ఆర్యా రాజేంద్రన్. ఆమెకు అదృష్టం కలిసి వచ్చింది. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో

మిగతా 2లో..

## కరోనా వ్యాక్సిన్ డ్రై రన్.. కృష్ణాజిల్లాలో ఏర్పాట్లు

### ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం




**అమరావతి, డిసెంబర్ 25 (ప్రజాపాలన) :** కరోనా వ్యాక్సిన్ అమలు కోసం ముందస్తుగా నాలుగు రాష్ట్రాల్లో డ్రై రన్ నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. దీనిలో భాగంగా ఈనెల 28, 29 తేదీల్లో ఏపీతో పాటు అసోం, గుజరాత్, పంజాబ్‌లో డ్రై రన్ నిర్వహించనున్నారు. ఇందు కోసం ఏపీలోని కృష్ణా జిల్లాను ప్రభుత్వం ఎంపిక చేసింది. దీనికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబర్ 28న కృష్ణా జిల్లాలోని ఆరు ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య కళాశాలల్లో కరోనా వ్యాక్సిన్ డ్రై రన్‌కు సిద్ధం కావాల్సిందిగా ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్యాధికారులకు ప్రభుత్వం

మిగతా 2లో..

## రైతుల ఆందోళన ఎఫెక్ట్.. రైల్వేకు రూ.2400 కోట్ల నష్టం..!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (ప్రజాపాలన) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశరాజధానిలో రైతుల ఆందోళన కొనసాగుతూనే ఉంది.. ఈ ఆందోళనకు తోడు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, బంద్‌లు కొనసాగుతున్నాయి... రైల్ రోకోలు, రాస్తారోకోలు ఇలా... ఎవ్వరికి తోచిన రీతిలో వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు రైతుల ఆందోళన సెగ రైల్వేశాఖకు గట్టిగా తగిలింది.. పంజాబ్‌లోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రైతు ఆందోళనల కారణంగా భారత రైల్వేకు రూ. 2,400 కోట్ల నష్టం వాటిల్లినట్టు నార్తరన్ రైల్వే ప్రకటించింది. రైతు ఆందోళనల ఎఫెక్ట్‌పై మీడియాతో మాట్లాడిన నార్తరన్ రైల్వే జీఎం అశుతోష్ గంగల్.. బియాస్, అమృత్ సర్ మధ్య ఒక సెక్షన్ రైతుల దిగ్బంధంలో ఉందన్నారు.. దీంతో తార్న్ తరణ్ జిల్లా గుండా ప్రత్యామ్నాయ మార్గంలో రైళ్లు నడుపుతున్నామని.. ఇది అతిపొడవైన సెక్షన్ కావడంతో అవసరానికి అనుగుణంగా రైళ్లు నడపలేకపోతున్నామని వెల్లడించారు. అంచనా ప్రకారం పంజాబ్‌లో రైల్వేలకు రూ. 2,400 కోట్ల వరకూ నష్టం వచ్చిందని చెప్పుకొచ్చారు అశుతోష్ గంగల్. రైతుల నిరసనలతో సమస్యలు తప్పడం లేదన్న ఆయన.. రైల్వే శాఖకు ఇది గుదిబండగా మారిందన్నారు. కాగా,

మిగతా 2లో..


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

## కొత్త వ్యవసాయ చట్టాలతో రైతులకు నష్టం జరగదు

(మొదటిపేజీ తరువాయి)

రైతులకు మేలు జరిగిందని అన్నారు. గ్రామాల్లోని రైతుల జీవనం మరింత మెరుగ్గా మార్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం 18వేల కోట్లు విడుదల చేశారు.

## 15 రోజుల పాటు ఇళ్ల పండగ

(మొదటిపేజీ తరువాయి)

అవుతుంది. 300 చదరపు అడుగుల టిడ్కో ఇళ్లలో జగనన్న స్కీమ్ కావాలా? చంద్రబాబు స్కీమ్ కావాలా? అని సర్వే చేశాం. 1.43 లక్షల మందిలో కేవలం ఒక్కరు మాత్రమే చంద్రబాబు స్కీమ్ అడిగారు. ఆ ఒక్కరికి చంద్రబాబు స్కీమ్‌లోనే ఇల్లు ఇస్తాం. మిగిలిన వారందరికీ జగనన్న స్కీమ్‌లో ఒక్క రూపాయికే ఇల్లు అందిస్తాం" అని సీఎం జగన్ అన్నారు.

## కరోనా వ్యాక్సిన్ డ్రై రన్.. కృష్ణాజిల్లాలో ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో తొలి విడతలో కోటి మందికి కరోనా వ్యాక్సిన్ వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనుగుణంగా సమాచార సేకరణతో పాటు మౌలిక సదుపాయాలను సమకూరుస్తున్నారు. తొలుత 3.6 లక్షల మంది ఆరోగ్య సిబ్బందికి.. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని 7లక్షల మంది ఫ్రంట్‌లైన్ సిబ్బందికి వ్యాక్సినేషన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యాక్సినేషన్ చేసేందుకు 90వేల మంది ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లకు శిక్షణ ఇస్తున్నారు. వ్యాక్సిన్ నిల్వ చేసేందుకు 2 నుంచి 8 డిగ్రీల చల్లదనంతో ఉండేలా 4,065 కోల్డ్ చైన్ బాక్సులను సిద్ధం చేశారు. దీంతోపాటు 29 రిఫ్రిజిరేషన్ వాహనాలను కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంచింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వ్యాక్సిన్ వచ్చిన వెంటనే విడతల వారీగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.

## 21ఏళ్ల వయస్సులో మేయర్‌గా ఆర్యా రాజేంద్రన్

(మొదటిపేజీ తరువాయి)

ముదవన్‌ముగల్ వార్డు నుంచి ఆర్యా రాజేంద్రన్ కౌన్సిల ర్‌గా ఎన్నియ్యారు. అయితే సీపీఎం జిల్లా నేతలు తిరువనంతపురం బాధ్యతలను ఆర్యాకు అప్పగిం చాలని నిర్ణయించారు. ఈ యేడు జరిగిన స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీ తరపున పోటీ చేసిన అతిపిన్న వయస్కురాలు కూడా ఆమె కావడం విశేషం. కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురం సీటును ఎల్‌డీఎఫ్ కైవసం చేసుకున్నది. కానీ తాజాగా జరిగిన ఎన్నికల్లో ఆ కూటమి తరపున పోటీలో నిలిచిన ఇద్దరు మేయర్ అభ్యర్థులు ఓడిపోవడం ఎల్‌డీఎఫ్‌కు తీరని లోటుగా మారింది. తిరువనంతపురంలోని ఆల్ సెయింట్స్ కాలేజీలో ఆర్యా రాజేంద్రన్ బీఎస్సీ మ్యాథమటిక్స్ రెండవ సంవత్సరం చదువుతున్నది. రాజకీయాల్లో ఆమె యాక్టివ్‌గా ఉంటున్నది. స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో ఆమె రాష్ట్ర కమిటీ సభ్యురాలు కూడా. సీపీఎం ఆధ్వర్యంలో నడుస్తున్న బాల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలిగా కూడా ఆర్యా బాధ్యతలు నిర్వర్తిస్తున్నది. నగర మేయర్ పోస్టును స్వీకరించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు ఆర్యా తెలిపారు.

## రైతుల ఆందోళన ఎఫెక్ట్.. రైల్వేకు రూ.2400 కోట్ల నష్టం..!

(మొదటిపేజీ తరువాయి)

ఎముకలు కొరికే చలిలో సైతం ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు రైతులు.. ఆ ఉద్యమంపై ఎంత తప్పుడు ప్రచారం చేసినా.. పట్టువదలని విక్రమా ర్కుడిలా ఆందోళన చేస్తున్నారు. ఓవైపు కేంద్రం కొన్ని ప్రతిపాదనలు చేస్తున్నా.. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు రైతులు.

## రజినీకాంత్ ఆరోగ్యం నిలకడగా ఉంది

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ఆస్పత్రికి వచ్చారు. ఆస్పత్రి వరకు కారులో వచ్చిన ఆయన అక్కడ మామూలుగానే నడుచుకుంటూ వెళ్లారు. రజినీకాంత్ సహజంగా టెస్టుల కోసం వచ్చి ఉంటారని భావించారు. కానీ, ఆయనకు హై బీపీ రావడంతో ఆస్పత్రికి వచ్చారని, ప్రస్తుతం చికిత్స జరుగుతోందని ఆస్పత్రి యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. రజినీకాంత్‌కు అపోలో ఆస్పత్రి లోని ఇంటర్నేషనల్ సూట్‌లోని ప్రత్యేక రూంలో వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక డాక్టర్ పర్యవేక్షణలో రజినీ సెల్ఫ్ ఐసోలేషన్లో ఉన్నారన్నారు. కూతురు ఐశ్వర్యను సైతం రూం దగ్గరకు రజినీ రావొద్దని చెప్పినట్లు అపోలో వైద్యులు తెలిపారు. ఇప్పటికే చెన్నై నుంచి హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రికి రజినీ వ్యక్తిగత వైద్యులు చేరుకున్నారు.

## వనమా సుబ్బారావు అందరి వారు - మాజీ మంత్రి పుల్లరావు



**నరసరావుపేట. ప్రజపాలన :** మాజీ మునిసిపల్ చైర్మన్ వనమా సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు టీడీపీ జిల్లా కార్యదర్శి కరిముల్లా,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమి రామిరెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,గొట్టిపాటి జనార్దన్ బాబు, వల్లెపు నాగేశ్వరావు,చల్లా సుబ్బారావు, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్, డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ అడ్వైజర్ స్పోర్ట్స్ & గేమ్స్ మాజీ క్రీడల ఇంచార్జ్ సభ్యులు యస్ కె. జిలానిమాలిక్, జొన్నలగడ్డ టీడీపీ అధ్యక్షులు నల్లపాటి చిన్న సుబ్బయ్య,తెలుగు యువత నాయకులు మెడబలిమి నవీన్ చౌదరి,కొరిటాల శ్రీనివాసరావు,గద్దం కరిముల్లా, నజీర్, మస్తాన్ తదితరులు వున్నారు ఈసందర్భంగా మాజీ మంత్రి పుల్లరావు మాట్లాడుతూ మాజీ మునిసిపల్ చైర్మన్ వనమా సుబ్బారావు రాజకీయలకు అతీతంగా అందరిని ఆకట్టుకున్న మంచి స్నేహితుడంటూ కొనియాడారు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని వారు లేని లోటు కుటుంబ సభ్యులకు, పార్టీకి తీరని లోటున్నారు.

## బిజెపి మైనార్టీ మెర్చా ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతి



**నరసరావుపేట. ప్రజాపాలన :** భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజపేయి 97 వ జయంతి కార్యక్రమం నరసరావుపేట మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో అమ్మ జిలాని, బిజెపి భాష ,కాకుమాను కోటేశ్వరరావు, మౌలాలి,, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పసుపులేటి సుబ్బారావు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సత్యానందం బాబు ఆధ్వర్యంలో వాజపాయ్ జన్మదిన వేడుకలు





**నరసరావుపేట. ప్రజాపాలన :** స్థానిక 60 అడుగుల రోడ్ నందు గల లిటిల్ హార్ట్స్ అనాధ ఆశ్రమం నందు ఉదయం 10 గంటలకు భారత రత్న భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ జన్మదిన కార్యక్రమాన్ని బి.జె.పి %రాజ% మోర్చారాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ సత్యానంద బాబు అధ్వర్యంలో నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టుబాకో బోర్డు చైర్మన్ యడ్లపాటీ రఘునాధ బాబు , నరసరావుపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షులు కర్ణ అమర సైదారావు , నరసరావుపేట అసెంబ్లీ ఇన్ చార్జ్ చిరుమామిళ్ళ రాము, పట్టణ మాజీ ప్రధానకార్యదర్శి చిరుమా మిళ్ళ ఆదినారాయణ, నరసరావుపేట పార్లమెంటు కేంద్రపథకాల మాజీ ఇన్ చార్జ్ అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, మాజీ కార్యవర్గ సభ్యులు మేడి కొండ కబ్బీరెడ్డి, యువమోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుడిపల్లి కృష్ణ మోహన్ , పట్టణ మాజీ ఉపాధ్యక్షులు కామినీడి హనుమంతరావు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కుందా బాగ్య రాజు , సీనాయర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనాధ పిల్లలకు భోజనాలు మేడికోండ సత్యానంద బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రఘునాధ బాబు మాట్లాడుతూ అటల్ బిహారి రి వాజ్ పాయ్ సేవలను కొనియాడుతూ ...సుపరిపాలనకు అంకురార్పణ చేసి దేశానికీ అవినీతి రహిత సేవలు అందించాలనే ధృడ సంకల్పంతో వాజ్ పాయ్ ఎక్కడ అవినీతికి పదవులకు ఆశపడకుండా కేవలం 13 రోజులకే ప్రధాని పదవిని త్యాగంచేశాడని అన్నారు.

13 మాసాలకే మరల ప్రధాని పదవిని త్యాగం చేశారని తదుపరి పూర్తికాలపు ప్రధానిగా సేవలు అందించారని ఆయన చూపిన మార్గంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనతో కొనసాగిస్తున్నారని వాజ్ పాయ్ మంచి ప్రతిభా పాటవాలు గలవాడని మంచి వాక్ చాతుర్యం మంచి భాషా నైపుణ్యం గలిగి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు అంటే ఇష్టపడేవాడని ఆయనకు ఉత్తమ పార్లమేంటేరియన్ గాను పద్మవిభూషణ గాను భారత రత్నగాను బిరుదులు పొందారని కొనియాడారు.

## మాలమహానాడు నేతల ఆధ్వర్యంలో మనుస్మృతి దహనం



**కోదూరు (ప్రజాపాలన) :** కోదూరు పంచాయతీ పరిధిలోని 9వ వార్డు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మనుస్మృతి దహనం కార్యక్రమం మాల మహానాడు నియోజక వర్గ నేత బత్తుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మను ప్రతులను బి.ఆర్ అంబేద్కర్ చేతులలో ఉంచి దహనం చేసారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారతదేశంలో కులాలను సృష్టించి అనేక అసమానతలను సాంఘిక దురాచారాలను ప్రవేశపెట్టి అంటరానితనం సతీసహగమనం లింగ వివక్ష వర్ణ వ్యవస్థలను చిత్రీకరించి మానవ మనుగడకు తీవ్ర ఆటంకంగా మారిన ఆచారాలను దైవ నిర్ణయం కాల ధర్మం అంటు మనుషుల మధ్య అనేక అసమానతలను సృష్టించిన మను స్మృతును 1927 డిసెంబర్ 25న 50 వేల మంది బహిరంగ సభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేసిన రోజుని పురస్కరించుకుని ఆయన అడుగు జాడల్లో ఆయన కోరుకున్న స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాల సాధన కోసం దేశవ్యాప్తంగా మను స్మృతుల దహనం చేయడం జరుగుతుందని వారికి మద్దతుగా కుల మత లింగ అసమానతలు లేని సమాజం కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో ఈ కార్యక్రమం చేస్తున్నామని వారు తెలిపారు. భారత రాజ్యాంగం వర్ధిల్లాలి సాంఘిక అసమానతలు నశించాలి అని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు కమిటీ సభ్యులు పులి రామకృష్ణ. చాట్రగడ్డ సురేష్. దాసి బాబురావు. గోసాల సతీష్. బి శివయ్య. గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పాయి జయంతి



**పొన్నూరు ప్రజాపాలన :** భారతరత్న మాజీ ప్రధాని "అటల్ బిహారీ వాజ్ పేయ్ 96వ జయంతి పురస్కరించుకుని పొన్నూరు పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మొగలిపువ్వ సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గండు శ్రీనివాస రావు, ప్రదీప్, కలపాల విజయలక్ష్మి, దాసరి రమేష్, ఏనుమల శ్రీనివాస రావు గౌడ్, గోలి శ్రీనివాస్, శ్రీనివాసరావు, వడ్రాణం ఉదయ్ రామ్, దుర్గా రాజ్యలక్ష్మి, వేజండ్ల శ్రీనివాస్, కృష్ణారావు, మల్లికార్జున పాల్గొన్నారు. తొలుత వాజ్ పాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**పొన్నూరు, ప్రజాపాలన :** పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో క్రిస్టమస్ సందర్భంగా శుక్రవారం పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే నిడుబ్రోలు 12 వ వార్డులోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో దుప్పట్లు పంచడం జరిగినది. సొసైటీ వ్యవస్థాపకుడు , గుంటూరు జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబర్ గూడవల్లి గంగాధర్ చేతులమీదగా పంచడం జరిగింది.

## వైఎస్సార్ జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ.. అంబరాన్నంటిన సంబరాలు





**నరసరావుపేట. ప్రజపాలన :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 26 లక్షలు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి పేదలకు అందించారు .అదే విదంగా తండ్రి అడుగుజాడల్లో నేడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో 30 లక్షల పై చిలుకు ఇళ్ళ పట్టాలు అక్క చెల్లెమ్మలకు అందించి చరిత్ర సృష్టించారు. ఈ నేపధ్యంలో నేడు నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు ,ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి అత్యంత విధేయులు అయిన డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నరసరావుపేట మండలం భసికాపురం గ్రామంలో 259 ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి గ్రామ ప్రజలు పూలవర్షం కురిపించి ,జేజేలు పలుకుతూ తమ గ్రామానికి ఆహ్వానించారు. నరసరావుపేట నియోజక వర్గ పరిధిలో ప్రప్రథమంగా బసికాపురం గ్రామంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించినందుకు గ్రామస్తులంతా హర్షాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క్రిస్టమస్, వైకుంఠ ఏకాదశి పర్వదినాల తో పాటుగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సీఎం వైయెస్ జగన్మోహన్ రెడ్డి ఇళ్ల పట్టాల పంపిణి పండుగను కానుకగా ఇచ్చారు అని తెలియజేయటకు గర్విస్తున్నాం అని తెలిపారు. అక్క ,చెల్లెమ్మలు పేరుతో 30 లక్షల పై చిలుకు ఇళ్ల పట్టాల పంపిణీ ద్వారా రాష్ట్ర చరిత్రలోనే ఒక సువర్ణధ్యాయాన్ని సృష్టించారని తెలిపారు. సంకల్ప బలం ముందు ఏ విద్రోహశక్తి నిలవలేదు అనటానికి నిలువెత్తు నిదర్శనమ్ ఈ ఇళ్ల పట్టాల పంపిణి అని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఎన్ని కుయుక్తులు పన్నినా , తన అనుచరులతో ఎన్ని కేసులు పెట్టించిన అదరని, చెదరని చిరునవ్వుతో అన్నిటినీ ఎదుర్కొని నేడు ఈ బృహత్తర కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. నియోజకవర్గ పరిధిలో ఏ కార్యక్రమం ప్రారంభించిన ఈ గ్రామం నుండే ప్రారంభించడం పరిపాటిగా వస్తుందని తెలిపారు.ఈ గ్రామంలో అక్క చెల్లెమ్మలు పేరు మీద 259 ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఎమ్మార్వో రమణ నాయక్, ఎం డిఓ బూసిరెడ్డి , హౌసింగ్ డీఈ సీతా రావమ్మ, ఈఓ పీర్డ్ విజయకుమార్, మండల కన్వీనర్ మోరబోయిన శ్రీనివాసరావు, గ్రామ మాజీ సర్పంచ్ వంపుగుడి జాన్, మాజీ జడ్పీటిసి అక్తబ్‌ప్రజలు ,వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలి



**కారంపూడి, ప్రజాపాలన :** గుంటూరు జిల్లా రెంతచింతల మండలంలోని సత్రశాల శివాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ముందుగా ఉత్తర ద్వారంగా వెంకటేశ్వర స్వామి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం హొమగుండంలో హొమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహకధికారి గాదె రామిరెడ్డి, ట్రస్ట్ బోర్డు వైస్ చైర్మన్ బాపనపల్లి శ్రీనివాసరావు మరియు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు,కుమ్మరి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధానకార్యదర్శి యాదవరపు కోటేశ్వరరావు లు పాల్గొన్నారు

## నరసరావుపేట నియెజకవర్గంలో మహిళలకు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి









**నరసరావుపేట. ప్రజపాలన :** ఆంధ్రప్రదేశ్‌లో 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' పథకం డిసెంబర్ 25న ప్రారంభం. డిసెంబర్ 25 నుంచి జనవరి 7 వరకూ ఈ కార్యక్రమం కొనసాగుతుంది. అన్ని నియోజకవర్గాల్లో ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ మొత్తంగా 30.75 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు ఈ రోజు నుండి పంపిణీ చేయడం జరుగుతుంది. అందులో భాగముగా మన నరసరావుపేట మండలములో గ్రామీణ ప్రాంతములలో 4453 మంది లబ్దిదారులకు గాను ప్రభుత్వ భూమి య.75.49 సెం. ం య.24.66 సెం. భూసేకరణ ద్వారా వెరశి మొత్తము య.102. 15 సెం. భూమిని మరియు నరసరావుపేట పట్టణ ప్రాంతములలో 7059 మంది లబ్ది దారులకు సుమారుగా ప్రభుత్వ భూమి య. 26.00 సెం. ం య. 98.28 సెం. భూసేకరణ ద్వారా వెరశి మొత్తము య.124. 28 సెం. భూమిని మొత్తము 11,512 కుటుంబము లకు గాను మొత్తము య.101.49 సెం. ప్రభుత్వ భూమి ని గుర్తించి భూసేకరణ ద్వారా య.102.94 సెం. భూమిని సుమారుగా 22 కోట్ల రూపాయల వ్యయముతో మన ప్రభుత్వము ద్వారా కొనుగోలు చేయబడి సదరు య. 204.43 సెం. భూమిని పూర్తిగా అభివృద్ధి చేసి లే-అవుట్లను ఏర్పాటు చేసి ఇల్లు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతములో 1 సెంట్ల స్థలము పట్టణ ప్రాంతంలో 1 సెంట్ స్థలం పంపిణీ చేయుటకు అధికారులు అహర్నిశలు శ్రమించి సిద్ధము చేయడం జరిగినది.

ఈ రోజు ముక్కోటి ఏకాదశి మరియు క్రిస్మస్ పండుగ శుభ పర్వ దినమున మన నరసరావుపేట మండలము కొత్తపాలెం శివారు బసికాపురం గ్రామము నందు 258 లబ్దిదారులకు గాను య.7.15 సెం. ప్రభుత్వ భూమిలో ఆదివారం వై.యస్.ఆర్. జగనన్నకాలనీ కార్య క్రమము ఆవిష్కరణ నరసరావుపేట నియోజక వర్గ శాసన సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి , పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయులు , సబ్ కలెక్టర్ కుమారి శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ పట్టాలు పంపిణీ ప్రారంభోత్సవం సందర్భముగా విచ్చేసిన ప్రజలందరికీ పాత్రికేయ మిత్రులకు అందరికీ శుభాకాంక్షలు తెలియ చేయుచున్నాము.

## వైకుంఠ ఏకాదశికి పోటెత్తిన భక్త జనసమూహం



**వేటపాలెం, ప్రజాపాలన:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం వేటపాలెంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి వేకువజామునుంచే పోటెత్తిన భక్త జనసమూహం. దేవస్థాన ప్రెసిడెంట్ సాబినేని లలితబాబు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశిక సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారికీ దర్శించుకోవడానికి పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. ఏకాదశి రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం వద్ద భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారని, మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తారనే దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరి పల్లక సత్యనారాయణ, బాణాల ఉమ, బొమ్మిడి రాము, ఎస్ నాగార్జున, చుండురి భవాని శంకర్ తదితరులు పాల్గొనారు.

## గుడ్లవల్లేరులో ఆనందోత్సాహాల నడుమ క్రిస్మస్ వేడుకలు

**గుడ్లవల్లేరు, ప్రజాపాలన :** ఈరోజు మండలంలోని కూరాడ గ్రామంలో ఇండియా బైబిల్ చర్చ్‌లో క్రిస్మస్ ఆరాధన అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు జాన్ బెన్నీ లింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల తహశీల్దారు కె ఆంజనేయులు మరియు మండలం ఎస్ ఐ టి సూర్య శ్రీనివాస్ కేకు కట్ చేసి క్రిస్మస్ బహుమతులుగా ఇరువురు చేతుల మీదగా దుప్పట్లు నూతన వస్త్రాల్ని ఇవ్వటం జరిగినది. క్రిస్మ స్ అంటే ప్రపంచంలో ఉన్న వారందరికీ సంతోషమే. అలాగే ఈ సంతోషం మరల క్రిస్మస్ వచ్చేవరకు మీ అందరికీ ఉండాలని ఎమ్మార్వో ఆంజనే యులు అన్నారు. అనంతరం ఎస్ ఐ టి సూర్య శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ క్రిస్మస్ రోజున మీ అందరూ ఒక ప్రమాణం చేయాలి. మీ పిల్లల్ని బాగా చదివించాలని అంటూ వచ్చిన భక్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఏఐసిసి జాతీయ నాయకులు జాన్ బెన్నీ లింగం మాట్లాడుతూ పరలోక మహిమను వదిలి మనుషుల హృదయములో ఉండాలనే ఉద్దేశంతో మానవ శరీర ఆకారంలో ఏసుప్రభు పుట్టటం ఇది ప్రపంచానికి పండుగ రోజు ఈ పండుగ రోజున అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటునానని అన్నారు.

## రైలు ప్రమాదంలో తల్లిని కోల్పోయిన బాలికకు 'మేమున్నాం' భరోసా




**గుడ్లవల్లేరు, ప్రజాపాలన:** మంగళవారం రైలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మహిళలు కొంగవరపు పున్నమ్మ (45) పసుపులేటి లక్ష్మీ (38) దుర్మరణం పాలైన సంఘటనలో మృతిచెందిన మహిళలు గుడ్లవల్లేరు రైల్వే బ్రిడ్జి సమీపంలో కాలువకు ఆనుకుని మామిడి కోళ్ళ రోడ్ లో గుడిసెల్లో ఉంటున్నారు. ఇద్దరు మహిళలు ఇళ్ళల్లో పాచి పనులు చేసుకుని, రోజు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న కుటుంబాలు. మృతిచెందిన మహిళలు ఇద్దరు రాత్రి అల్పహారం తీసుకొని వస్తుండగా ఈ సంఘటన జరిగింది. పున్నమ్మకు భర్త ,ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు,లక్ష్మీ కొన్ని సంవత్సరాల క్రితమే భర్త అనాదరణకు గురై ఒంటరిగా జీవిస్తూ కుమార్తెకు అనీ తానై పదోవ తరగతి చదివించుకొనుచుండగా, రైలు ప్రమాదం రూపంలో తల్లి ని కోల్పోయి ఒంటరైన ఆ బాలికను ఆదరించే వారు, అక్కున చేర్చుకునే వారు లేక ఆ పిల్ల జీవితం ఒక ప్రశ్నర్ధకంగా మారింది. వారి ఇరు కుటుంబాల దయనీయ స్థితిని తెలుసుకుని 'మేమున్నాం' అనే సేవా సంస్థ ద్వారా సహాయం చేయాలి అని భావించి ఒకొక్క కుటుంబానికి రూ 3000/- నగదును ఆర్థిక సహాయంగా మరియు 20 కేజీల బియ్యం, నెల రోజులకు సరిపడా పచారి సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు తహశీల్దార్ ఆంజనేయులు , జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ సూపరింటెండెంట్ బి ఎన్. పాల్ బాబు ,ఎ ఎస్ ఐ సారధి బాబు, మేమున్నాం సేవా సంస్థ సభ్యులు వీణం శ్రీనివాస్, కొత్తపల్లి విజయ భాస్కర్, పృథ్వీ కోటయ్య, రెవెన్యూ శాఖ సిబ్బంది మరియు గుడ్లవల్లేరు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదికి రోడ్లు విస్తరణ, ఆటోనగర్ నిర్మాణం పూర్తి చేస్తా!



**ప్రజాపాలన, పొన్నూరు :** పొన్నూరు పట్టణంలో జఠిలంగా ఉన్న ట్రాఫిక్ సమస్య నిర్మూలనకు రోడ్డు విస్తరణ, ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఆటోనగర్ నిర్మాణం ఏడాదిలోనే పూర్తిచేస్తామని స్థానిక శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య హామీ ఇచ్చారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి, క్రిస్మస్ పండుగలను పురస్కరించుకుని వైకాపా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేసి కార్యకర్తలతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ పరిధి లోని చేబ్రోలు వద్ద కొమ్మమూరి కెనాల్ పై ఉన్న పాత వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి రూ. 35.35 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభ మవుతాయన్నారు. తొలుత పండుగ లను పురస్కరించుకుని స్థానిక సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు, పాత పొన్నూరు చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా కార్యక్రమాలలో మార్కెట్ యార్డు చైర్మన్ బోనిగల వేణుప్రసాద్, వ్యవసాయ శాఖ సలహా మండలి డైరెక్టర్ వడ్రాణం ప్రసాదరావు, ఆకుల వెంకటేశ్వరరావు, కొల్లూరు శ్రీనివాసరావు, షేక్ సూఫీయా, బొద్దులూరి రంగారావు, గెరాకు మారి, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల పంపిణీ, నిర్మాణం అనేది నిరంతరం కార్యక్రమం : శాసనసభ్యురాలు విడదల రజిని

**చిలకలూరిపేట, ప్రజాపాలన :** మండలంలోని పసుమర్రులే అవుట్‌లో అంగరంగ వైభవంగా ఇళ్ల పట్టాల పంపిణీ, నూతన గృహాల నిర్మాణానికి శంకుస్థాపనతొలి రోజు పసుమర్రు లేఅవుట్‌లో 8218 మందికి ఇళ్ల పట్టాల పం పిణీ, ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు కనీవిని ఎరుగని పరిపాలన కొన సాగుతోందని శాసనసభ్యురాలు విడదల రజిని తెలిపారు. ప్రభుత్వం శక్రవారం నుంచి ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. చిలకలూరిపేట నియోజకవర్గంలో తొలి రోజు పట్టణ ప్రజలకు సంబంధించిన పసుమర్రు లేఅవుట్‌లోని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అక్కడే ఇళ్ల నిర్మాణానికి శంకుస్థా పన చేశారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్క రించారు. ఈ లేఅవుట్ లో 8218 మందికి ఇళ్ల పట్టాలు శుక్రవారం పంపిణీ చేశారు. వీరందరికీ ఇళ్ల నిర్మాణాలు కూడా శనివారం మొదలయ్యాయి. ఎమ్మెల్యే అధికారికంగా ఒక ఇంటికి శంకుస్థాపన చేసి, నిర్మాణం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు సందర్భాల్లో పంచిన మొత్తం ఇళ్ల స్థలాల సంఖ్య కేవలం 15,747 మాత్రమేనని చెప్పారు. తమ ప్రభుత్వం ఈ ఒక్క రోజే చిలకలూరిపేట నియోజకవ ర్గంలో ఇస్తున్న మొత్తం ఇళ్ల పట్టాల సంఖ్య ఏకంగా 18,765 అని తెలిపారు. గత పాలకులు, ప్రభు త్వాలు 73 ఏళ్ల కాలంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల కంటే తమ 18 నెలల ప్రభుత్వ కాలంలో ఇస్తున్న ఇళ్ల పట్టాలు చాలా ఎక్కువ సంఖ్యలో ఉన్నాయని, ఇది తమకు ఎంతో గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. చిత్తశుద్ధి ఉన్న నాయకుడు గొప్ప పరిపాలనను అందిస్తే ఎలా ఉంటుందో ఈ లెక్కలే చెబుతున్నా ని చెప్పారు. 73 ఏళ్ల కాలంలో సాధ్యం కానిది 18 నెలల్లోనే సాధ్య మైందంటే అది సామాన్య విషయం కాదని, ఇంతటి గొప్ప పాలనలో తాను భాగస్వామినవడం తనకు ఎంతో గర్వకారణమని చెప్పారు. తమ ప్రభుత్వం కేవలం ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో సరిపెట్టుకోదని, ఇళ్లు కూడా నిర్మించి ఇస్తుందని, పేద ప్రజల సంతోషం కోసం తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని డబ్బులైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.

మేం నిర్మిస్తున్నది ఇళ్లు కాదు.. ఊర్లు తమ ప్రభుత్వం నిర్మిస్తున్నది ఇళ్లు కాదు.. ఊర్లు అని ఎమ్మెల్యే విడదల రజిని తెలిపారు. లబ్ధిదారులకు తమ ప్రభుత్వమే స్థలాలు ఇస్తుందని, తమ ప్రభుత్వమే ఇళ్లు కట్టి ఇస్తుందని చెప్పారు. ఆ స్థలాల అభివృద్ధి కూడా తమ ప్రభుత్వమే చేపడుతుందని తెలిపారు. అన్ని లే అవుట్లు స్కూళ్లు, సచివాలయాలు, రోడ్లు, కాలువలు అన్నింటినీ తామే నిర్మించి ఇస్తామన్నారు. వైఎస్సార్, జగనన్న కాలనీలు ప్రత్యేక గ్రామాలుగా, ఆదర్శవంతమైన ప్రాంతాలుగా వర్ధిల్లుతాయని వివరించారు. ఎక్కడిదాకో ఎందుకని, ఈ రోజు ఇళ్ల పట్టాలు ఇస్తున్న పసుమర్రు లే అవుట్‌నే ఉదాహరణగా తీసుకుందామని చెప్పారు. ఈ ఒక్క చోటే ఏకంగా 8వేల మందికిపైగా ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని, అంటే ఒక ఏడాదిన్నర కాలంలో ఇక్కడ 8వేలకు పైగా కుటుంబాలు నివసించబోతున్నాయని వివరించారు. అంటే సమీప భవిష్యత్తులో ఈ ప్రాంతం ఎంత రద్దీగా ఉండబోతోందో ఒక్కసారి ఊహించుకోవాలని చెప్పారు.

**చంద్రబాబు భయంతో వణికిపోతున్నారు**

ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఈ ఒక్క కార్యక్రమం ఆయన్ను రాజకీయ సమాధి చేస్తుందనే భయం ఆయన్ను వెంటాడుతోందని చెప్పారు. అందుకే కోర్టుల్లో ఉన్నవి, లేనివి కేసులు వేస్తున్నారని, ఇళ్ల స్థలాల కార్యక్రమాన్ని అడ్డుకోవాలని పన్నాగాలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. లేనిపోని విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇళ్ల స్థలాల విషయంలో సైంధవుడి పాత్ర పోషిస్తున్న చంద్రబాబునాయుడిని చరిత్ర క్షమించదని హెచ్చరించారు. ఇప్పటికే చంద్రబాబు ప్రజలకు ఎంతో నష్టం చేశారని దుయ్యబట్టారు. ఇప్పుడు కూడా పేదలకు అన్యాయం చేసేలా ప్రవర్తిస్తున్నారని, ఈ రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్న చంద్రబాబునాయుడు చరిత్రలో ఒక చీకటి అధ్యాయంలా మిగిలిపోవడం ఖాయమని స్పష్టంచేశారు. ఈ రోజు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఇంత అట్టహాసంగా, ఇంత గొప్పగా జరుగుతుండటం చూస్తుంటే తనకు ఎంతో గర్వకారణంగా ఉందని ఎమ్మెల్యే విడదల రజిని సంతోషం వ్యక్తంచేశారు. పసుమర్రు గ్రామంలో జరుగుతున్న ఈ వేడుక చూస్తుంటే జగనన్న ప్రభుత్వంలో భాగస్వామురాలినైనందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ఇంటి స్థలం కోసం, ఇక్కడే ఈ రోజు నుంచి నిర్మించనున్న ఈ ఇంటి కోసం ఏ ఒక్కరికైనా ఒక్క రూపాయి అయినా ఇచ్చారా..? అంటూ ప్రశ్నించారు. ఏ ఒక్కరైనా, ఒక్క రూపాయి లంచం అయినా మీ దగ్గర తీసుకున్నారా.. అని ప్రజలను అడిగారు. పూర్తి ఉచితంగా, ఏ ఒక్కరిపై ఆధారపడకుండా, ఎవరికీ లంచాలు ఇవ్వకుండా ఈ రోజు ఈ ఆస్తి ప్రజల సొంతం అవుతోందని చెప్పారు. పేదల జీవితాలు అభివృద్ధి చెందితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అని మన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడూ చెబుతూ ఉంటారని, అందుకోసమే ఆయన అహర్నిశలూ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఆర్థిక సమానత్వ సాధన అనే సీఎం జగనన్న ఆలోచనల్లోంచే తమ సంక్షేమ పథకాలు మొత్తం పుట్టుకొచ్చాయని చెప్పారు. ఎన్నో సంక్షేమ పథకాలు ఇప్పుడు ప్రజల ఇంటికి నేరుగా చేరుతున్నాయని, వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు జమ అవుతోందని, ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రజలు తమ ప్రభుత్వంలో సుఖ సంతోషాలతో హాయిగా ఉన్నారని ఆనందం వ్యక్తంచేశారు.

**పసుమర్రుకు పండుగొచ్చింది**

చిలకలూరిపేట నియోజకవర్గంలో పసుమర్రు గ్రామంలో చేపట్టిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా జరిగింది. సభా ప్రాంగణం, లే అవుట్ మొత్తం ప్రజల ఆనందోత్సాహాలు, కేరింతలతో హోరెత్తింది. సభా ప్రాంగణంలో 25 అడుగుల ఎత్తున సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కటౌట్ ఏర్పాటు చేశారు. వేదికపై కూడా ఆరు అడుగుల వైఎస్ జగన్ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కటౌట్ సమక్షంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. మహిళలు నిర్వహించిన కోలాటం ఆకట్టుకుంది. ఇళ్ల లబ్ధిదారులు థ్యాంక్యు సీఎం సర్ అటూ ప్లకార్డులు ప్రదర్శించారు.



మహిళలు పెద్ద ఎత్తున ప్లకార్డులతోపాటు సీఎం జగన్ మాస్కులు ధరించారు. వేదిక వద్ద పండుగ వాతావరణం నెలకొం ది. తీన్మార్‌తో ప్రాంగణమంతా హోరెత్తింది. డీజే మోతలు మార్మోగాయి. పసుమర్రు గ్రామ సెంటర్ నుంచి లే అవుట్ వరకు ఎమ్మెల్యే ర్యాలీగా లే అవుట్‌కు చేరుకున్నారు. దారి పొడవునా పూలతో ప్రజలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లెద్దు చిన్న, వైస్ చైర్మన్ సింగిరెడ్డి కోటిరెడ్డి,రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియా వలి,పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహ ఖాన్,యడ్లపాడు మండల అధ్యక్షులు కల్లూరి విజయకుమార్, నాదెండ్ల మండల అధ్యక్షుడు గొంటు శ్రీనివాసరెడ్డి,చిలకలూరిపేట మండల అధ్యక్షులు దేవినేని శంకరరావు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మారుబోయిన నాగరాజు,పట్టణ ముస్లిం,మైనారిటీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు గుంజి వీరాంజనేయులు, పట్టణ యస్.సి సెల్ అధ్యక్షులు బండారు వీరయ్య,పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాలకోటి నాయక్, యడ్లపాడు మండల జడ్పీటీసీ అభ్యర్థి ముక్తా వాసు, చిలకలూరిపేట మండల జడ్పీటీసీ అభ్యర్థి కోట సుధారాణి, నాదెండ్ల మండల జడ్పీటీసీ అభ్యర్థి కాట్రగడ్డ మస్తాన్ రావు,పసుమర్రు గ్రామ నాయకులు జాలాది సుబ్బారావు, మస్తాన్ వలి,పార్టీ నాయకులు బషీర్ మేస్త్రి,తోట బ్రహ్మస్వాములు, నిడమానూరు సాంబశివరావు,ఉప్పల భాస్కర్, వేటపాలెం సుభాని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇళ్ల పట్టాలు పంపిణీ

**పొన్నూరు, ప్రజాపాలన :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేర్చటానికి నవరత్నాలు – పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య శుక్రవారం క్రిస్టమస్, ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాల రోజున ఇళ్ల పట్టాల పంపిణీ శుభ దినంగా భావిస్తున్నానని ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు మరియు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. మొదటిగా పొన్నూరు పట్టణ వై ఎస్ ఆర్ సి పి పార్టీ కార్యాలయం నందు క్రిస్మస్ కేక్ కటింగ్ జరుపుకొని అనంతరం పొన్నూరు రూరల్ చిన ఇటికంపాడు గ్రామమునందు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి నండూరు గ్రామంలో లబ్ధిదారుల అందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ మహిళలకు అందజేశారు. మాచవరం గ్రామంలో ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తో కలిసి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు. అనంతరం జడవల్లి గ్రామము లో ఇటీవల నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్ల కు కిలారి రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఊరికి ఇంకా వేయవలసిన రోడ్లను కూడా త్వరలో ప్రారంభిస్తామని, జడవల్లి గ్రామాభివృద్ధికి తప్పక తోడ్పాటు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బోనీ గల వేణు ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ సలహామండలి డైరెక్టర్ వడ్రాణం ప్రసాద్ రావు,ఆకుల వెంకటేశ్వరరావు, తహశీల్దార్ పద్మనాభుడు, ఎంపిడివో దీప్తి,ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు
1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతీ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం
అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.
జై భీం, జై ఫూలే, జై బహుజన
సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**శనివారం 26 డిసెంబరు 2020**


## సాలుకౌలురైతుల కష్టాలు తీరేదెన్నడు?

కౌలురైతులను గుర్తించడంలో జగన్ ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తోంది? కొత్తగా సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి ప్రతి 50 ఇళ్లకు ఒకరు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందిని ఉద్యోగస్థులుగా నియమించినా కౌలురైతులను ఎందుకు గుర్తించడం లేదు? 2018లో పోలిస్తే 2019లో రైతు ఆత్మహత్యలు 35.4 శాతం పెరిగాయి. ముఖ్యమంత్రి జగన్ ఇష్టానుసారంగా హామీలిచ్చి అమలు చేయకపోవటం వలనే కౌలురైతులు ఇంత దారుణంగా చనిపోతున్నారు.

కేంద్రంలోను, రాష్ట్రంలోను ప్రస్తుతం అధికారంలో ఉన్నవారు అన్నదాతలకు ఆపద్బాంధవులేనా? వ్యవసాయ రంగాన్ని బతికించుకునేందుకు కౌలురైతులు తమ ఆస్తులను తెగనమ్ముకుంటున్నారు. రైతుల దుస్థితిని 'ప్రజాస్వామ్య' పాలకులు ఉపేక్షిస్తున్నారు. ప్రభుత్వ కబంధహస్తాల మధ్య కౌలురైతులు నలిగిపోతున్నారు.

స్వతంత్ర భారతదేశం తొలినాళ్ళలో కౌలుదారులకు రక్షణ కల్పించడానికి దేశవ్యాప్తంగా కౌలుచట్టాలను తీసుకువచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ 1956లో 'కౌలుదారుల పరిరక్షణ చట్టం'ను ఆమోదించింది. అయితే ఆనాడు ప్రజలను విశేషంగా ప్రభావితం చేసిన 'దున్నేవాడిదే భూమి' అనే సిద్ధాంతానికి భయపడి ఆ చట్టాన్ని నాడు ఎవరూ అమలు చేయలేదు.

2011లో కౌలుదారులకు గుర్తింపుకార్డులు జారీచేసే ప్రయత్నం జరిగింది. 2015లో నీతిఆయోగ్ కౌలు సంస్కరణలపై ఒక నిపుణుల కమిటీని నియమించింది. 2016లో ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం ఎవరైతే సాగుదారులుగా ఉన్నారో వారికి కౌలుదారులుగా గుర్తింపు లేదు! ఎవరు సాగుదారులు ఉంటారో వారికి రుణ అర్హత కార్డులు ఇచ్చి ప్రభుత్వ పథకాలైన ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా లాంటివి వర్తింపజేయాలని ఆ నివేదిక సూచించింది. తెలుగుదేశం ప్రభుత్వం భూమిదారులు తమ హక్కు కోల్పోకుండా 15 లక్షల మంది కౌలుదారులకు గుర్తింపు కార్డులు జారీ చేసింది. తద్వారా కౌలురైతులకు ఇతోధికన్యాయం చేసింది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 'సాగుదారుల హక్కుల చట్టం'గా పేరు మార్చిఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. కొత్త సీసాలో పాత సారాలాగా ఏమీ ఉపయోగం లేకుండా భూమి స్వంతదారుడికి, కౌలుదారుడికి మధ్య 11 నెలల ఒప్పందం ఉంటేనే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వర్తిస్తాయని చెప్పారు.

రాష్ట్రంలో 86 లక్షల మంది రైతులు ఉన్నారు. వారిలో మూడు వంతుల మందిని కౌలుదారులుగా గుర్తించినా హక్కులపరంగా ఏమీ సాధ్యమవడం లేదు. కౌలురైతులు శారీరకంగా, ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అరకొర ఫలాలు భూహక్కుదారులకు మాత్రమే అందుతున్నాయి గానీ కౌలుదారునికి ఏమాత్రం ప్రయోజనం కలగడం లేదు. కలిగించాలనే శ్రద్ధ కూడ పాలకులు చూపడం లేదు. కేవలం కొద్దిమంది సంపన్న రైతులు మానవత్వంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను కౌలురైతులకు అందిస్తున్నారు. ప్రభుత్వం దగ్గర ఇంత పెద్ద యంత్రాంగం ఉన్నా కౌలురైతులను గుర్తించడంలో ఎందుకు వెనకడుగు వేస్తోంది? ప్రభుత్వ యంత్రాంగంలో కొత్తగా సచివాలయాలు, వాలెంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి ప్రతి 50 ఇళ్లకు ఒకరు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందిని ఉద్యోగస్థులుగా నియమించినప్పటికీ కౌలురైతులను ఎందుకు గుర్తించడం లేదు? సంక్షేమఫలాలు వారికి అందని ద్రాక్షగానే మారాయి. ఇన్‌పుట్ ధరలు, వడ్డీల భారంతో వాళ్లు కుంగిపోతున్నారు. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు వారిని ఆదుకోవాలన్న ప్రస్తావనే ఉండటం లేదు. పంట రుణాల జారీ సందర్భంగా కూడా కౌలురైతులను బ్యాంకర్లు పట్టించుకోవడం లేదు. వ్యవసాయం చేయకపోయినా సొంత భూమి ఉన్న రైతులకు బ్యాంకర్లు పంట రుణాలు ఇస్తున్నారు. ప్రభుత్వ ఫలాలు సైతం వారికే అందుతున్నాయి. కానీ కౌలురైతులను పట్టించుకోవడం లేదు. అప్పులు, వాటికి వడ్డీలు కట్టలేక భూములు, ఆస్తులు తనఖా కింద కోల్పోతున్న వారు కొందరైతే, పాత అప్పులు తీర్చేందుకు కొత్త అప్పులు చేస్తూ భారంగా బతుకు బండి లాగిస్తున్నవారు మరికొందరు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దాదాపు 8 లక్షల మంది కౌలురైతులను గుర్తించడం జరిగింది. తద్వారా అన్ని పథకాల్లో వారికి న్యాయం చేశారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం మాత్రం 15.36 లక్షల మంది ఉన్న కౌలురైతులను 1,53,123 మందికి తగ్గించి రైతు భరోసా పథకాన్ని అమలుచేస్తోంది. అందులోనూ ఆంక్షల మీద ఆంక్షలతోలబ్ధిదారుల సంఖ్యను తగ్గించిందే తప్ప రైతులకు నిజంగా న్యాయం చేయాలన్న ధ్యాస ప్రభుత్వానికి లేదు. 2019లో కొత్త కౌలురైతుల చట్టం తెచ్చి బ్యాంకుల నుంచి వారికి రుణాలు అందకుండా చేశారు. ప్రభుత్వం రైతు భరోసా అమలు చేయడం కోసం కౌలురైతులకు పంట సాగుదారుల హక్కు అనే నూతనపత్రాన్ని తీసుకువచ్చింది. భూమి యజమాని రెవెన్యూ అధికారుల సమక్షంలో సంతకం చేస్తేనే సీసీఆర్‌సీ గుర్తింపు కార్డు ఇస్తారని అందులో మెలిక పెట్టారు. ఈ కార్డు 11 నెలలు మాత్రమే అమలులో ఉంటుంది. సీసీఆర్‌సీ కార్డు ఉన్న కౌలురైతులకు మాత్రమే వైఎస్‌ఆర్ రైతు భరోసా నగదు అందుతుంది. గతంలో రెవెన్యూశాఖ ఇచ్చిన రుణ అర్హతపత్రం (ఎల్‌ఈసీ), వ్యవసాయశాఖ ఇచ్చిన సాగు ధ్రువీకరణ పత్రం (సీవోసీ) ఆధారంగా బ్యాంక్‌లు, సహకార సంఘాలు పంట రుణాలు ఇచ్చాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా భూమి యజమాని సంతకం ఉంటేనే కౌలురైతులకు పంట సాగుదారుల హక్కు పత్రం (సీసీఆర్‌సీ) ఇవ్వాలని ఆదేశించడం వారి పాలిట మరణశాసనంలా మారింది. దీంతో గతంలో ఇచ్చిన ఎల్‌ఈసీ, సీవోసీ కార్డులు ఇప్పుడు చెల్లడం లేదు. దీంతో బ్యాంక్‌లు, సహకారసంఘాలు ఆయా కార్డులపై రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వం పట్టించుకోనందున కౌలురైతులకు పరపతి రక్షణ లేకుండా పోయింది. ఫలితంగా ఎదురవుతున్న సమస్యల ఊబిలో చిక్కుకుపోయి అల్లాడుతున్న రైతుల ఆత్మహత్యలు 2018లో జరిగిన వాటితో పోలిస్తే 2019లో 35.4 శాతం పెరిగాయి. జగన్ సర్కార్ రైతులను నమ్మించి మోసం చేసింది. ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకపోవటం వల్లనే కౌలురైతులు ఇంత దారుణంగా చనిపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విత్తనాలు అందించలేకపోవడంతో క్యూలో నిలబడి గుండెపోటుతో చనిపోయిన రైతులు కూడ ఉన్నారు.

అధికారంలోకి వస్తే ప్రతి రైతుకి ఏటా రూ. 12,500 ఇస్తానని చెప్పి రైతు భరోసా పథకాన్ని రైతుదగా పథకంగా మార్చారు. జగన్ ఇచ్చిన హామీ ప్రకారం 12,500, కేంద్రం ఇచ్చే రూ. 6000 కలుపుకొని మొత్తం 18,500 వస్తాయని రైతులందరూ భావించారు. తీరా అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 12,500లకు బదులు రూ. 6,500 మాత్రమే ఇచ్చి తడిగుడ్డతో రైతు గొంతు కోశారు. 2019 బడ్జెట్ ప్రసంగంలో 65లక్షల మంది రైతులు, 15 లక్షల మంది కౌలురైతులకు రైతుభరోసా అమలు చేస్తామని చెప్పి చివరకు కౌలురైతులకు అన్యాయం చేశారు. రైతు సాయం అందించడంలో కూడా కులాలను చూశారు! వైసీపీ ప్రభుత్వ దగావల్ల 200 మంది కౌలురైతులు చనిపోయారు. రైతు భరోసా పథకం లబ్ధిదారులను ఏటా తగ్గిస్తున్నారు. 2018-19లో వారి సంఖ్య 57 లక్షల మంది కాగా, ఆగస్ట్ 2020 రైతుభరోసా పథకం ఆరో వాయిదా సొమ్ము అందుకున్న వారి సంఖ్యను కేవలం 38.45 లక్షల మందికి పరిమితం చేశారు. 18.26 లక్షల మందికి ఆ పథకం వర్తింపజేయకుండా పంగనామాలు పెట్టారు. గిట్టుబాటు ధర కోసం రూ. 3 వేల కోట్లతో ఏర్పాటు చేస్తామన్న ధరల స్థిరీకరణ నిధి కేవలం పేపర్లకే పరిమితం అయింది.

రాష్ట్రంలో 2020 మార్చి నుంచి అక్టోబర్ వరకు ప్రభుత్వం కొనుగోలు చేసిన పంటలు నామమాత్రమే. అరటి, తీపి నారింజ పంటల కొనుగోలుకు ఇప్పటివరకు 11.84 కోట్లు మాత్రమే రైతులకు చెల్లించారు. 2019%--%20లో ధరల స్థిరీకరణ నిధి కింద రూ. 3200 కోట్లతో పంటలను కొనుగోలు చేశామంటూ జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారు. కేవలం 361.01 కోట్లు మాత్రమే ధరల స్థిరీకరణ కింద ఖర్చు చేశారు. అదేవిధంగా 2020%--%21 సంబంధించి 3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటూ కేవలం 524.02 కోట్లు మాత్రమే మంజూరు చేశారు. అయినా రైతులను ఏమార్చేందుకు జగన్ ప్రభుత్వం ఆపసోపాలు పడుతోంది. 64 లక్షల మంది రైతులకు రూ. 4వేల కోట్లు సున్నా వడ్డీకి ఇస్తామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి రైతులను 14.58 లక్షల మందికి, సహాయాన్ని రూ. 510 కోట్లకు కుదించారు.

కౌలుదారుడికి గుర్తింపుకార్డు ఇవ్వటానికి కూడ ప్రభుత్వానికి చేతులు రావడం లేదు. రైతు భరోసాను వర్తింపజేస్తానని హామీనిచ్చి కేవలం 2019 సాగుదారుల హక్కుల బిల్లులను అడ్డంపెట్టుకొని 11 నెలల అగ్రిమెంట్లు లేవని చెప్పి చేతులు దులుపుకుంటోంది. కౌలుదారుడికి గుర్తింపు కార్డు ఉంటే నష్టపరిహారమే కాకుండా, ప్రభుత్వం నుంచి రైతుకు ఏ రకంగా సాయం అందుతుందో అదే విధంగా కౌలుదారుడు కూడా సాయం పొందేవాడు. కౌలుదారుల హక్కులను కాపాడడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా తమ హక్కులను పరిరక్షిస్తూ అమలుచేస్తున్న అన్ని పథకాలను తామందరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్న కౌలుదారుల మొరను రాష్ట్రప్రభుత్వం ఆలకించాలి.

# కార్పొరేట్లకు ప్రత్యామ్నాయంగా కో ఆపరేటివ్‌లు

కొత్త సాగుచట్టాల ప్రభావంతో రైతుల జీవితాలు మరింత సంక్షోభానికి గురి కాకుండా ఉండాలంటే ఏం చేయాలి? గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతు, మహిళ, ఇతర ప్రజల సహకారసంఘాలను సమన్వయపరిచి బలోపేతం చేయాలి. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన మార్గదర్శనం చేయాలి. కార్పొరేట్లపై ఆధారపడకుండా సదా ప్రజలు సహకారసంఘాలపై ఆధారపడడమే అన్ని విధాల శ్రేయస్కరం.

కేంద్రప్రభుత్వం ఇటీవల తీసుకు వచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు కార్పొరేట్ కంపెనీలను బలోపేతం చేస్తాయని, వాటి కబంధ హస్తాల్లోకి దేశ వ్యవసాయరంగం వెళుతుందని రైతులు, రైతు సంఘాల కార్యకర్తలు భావిస్తున్నారు. భారత రాజ్యాంగం, రాష్ట్రాలకు ఇచ్చిన సంపూర్ణ అధికారాలను కూడా ఈ చట్టాలు తుడిచిపెడతాయని రాజ్యాంగ కోవిదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలుత ఈ మూడు చట్టాలను వ్యతిరేకిస్తూ ఒక స్పష్టమైన వైఖరి తీసుకున్నది. రాజ్యసభలో ఈ మూడు బిల్లులకు వ్యతిరేకంగా మాట్లాడి ఓటింగ్ కోసం పట్టు పట్టింది. డిసెంబర్ 8న దేశవ్యాప్తంగా జరిగిన భారత్‌బంద్‌లో సైతం పాల్గొన్నది. దరిమిలా కేంద్రం నుంచి ఏ ఒత్తిడిలు వచ్చాయో తెలియదు కానీ, రాష్ట్ర ప్రభుత్వ పెద్దల గొంతు కొత్త వ్యవసాయ చట్టాల విషయంలో పూర్తిగా తగ్గిపోయింది. కేంద్రం తెచ్చిన చట్టాలు కనుక కొత్త సాగు శాసనాలను ప్రతి రాష్ట్రమూ అనివార్యంగా అమలు చేయవలసి ఉంటుందని తెలంగాణ వ్యవసాయమంత్రి నిరంజన్ అన్నారు. దీన్ని బట్టి ప్రభుత్వ ప్రస్తుత వైఖరి ఏమిటో స్పష్టమయింది. రైతులు, ప్రజలు మాత్రం తమ పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారు.

ఈ నేపథ్యంలో, ఇప్పటికే అమలులోకి వచ్చిన కొత్త సాగుచట్టాల ప్రభావంతో కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి రాష్ట్ర వ్యవసాయరంగం వెళ్ళిపోయి రైతుల జీవితాలు మరింత సంక్షోభానికి గురి కాకుండా ఉండాలంటే ఏం చేయాలి? గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతు, మహిళ, ఇతర ప్రజల సహకారసంఘాల మధ్య సమన్వయానికి, వాటి బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక విధానం ప్రకటించాలి. జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా ఆ సహకారసంఘాల మధ్య సమన్వయానికి ప్రభుత్వం తెచ్చే విధానపత్రం స్పష్టమైన మార్గదర్శనం చేయాలి. సహకారసంఘాల స్ఫూర్తిని పోగొట్ట కుండానే, వాటికి అవసరమైన అన్ని సహాయసహకారాలు ప్రభుత్వం, ప్రభుత్వ శాఖలు అందించాలి.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయిలో 909 'ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘాలు' ఉన్నాయి. 1956 కంపెనీ చట్టంలో సవరణల ద్వారా, 2013లో అమలులోకి వచ్చిన చట్టం కింద అన్ని జిల్లాలలో 330 'రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, కంపెనీలు ఉన్నాయి. మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యంతో గ్రామస్థాయిలో గ్రామ సంఘాలుగా 'మ్యాక్స్' చట్టం క్రింద ఏర్పాటయిన మహిళల సహకార సంఘాలు వేల సంఖ్యలో ఉన్నాయి. ఇవేగాక మత్స్య కారుల సహకారసంఘాలు, గీత కార్మికుల సహకార సంఘాలు, గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సంఘాలు మొదలైనవి వేల సంఖ్యలో ఉన్నాయి. గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ మహిళల భాగస్వామ్యంతో 12 రైతు ఉత్పత్తిదారుల సంఘాలను నిర్మించింది. వీటిని ఒక సమాఖ్యగా కలిపి రాష్ట్ర స్థాయిలో ఒక కంపెనీని నిర్మించింది.

రాష్ట్రస్థాయిలో ఈ సహకారసంఘాల



సమాఖ్యగా 'మార్క్‌ఫెడ్' ఉంది. 'వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీ' (ఎపిఎమ్‌సి) చట్టం కింద మార్కెటింగ్ శాఖ ఉంది. దీని ఆధ్వర్యంలో 191 మార్కెట్ యార్డులు, కమిటీలు ఉన్నాయి. వీటిలో 750 మంది పర్మినెంట్ సిబ్బంది, 1500 మంది కాంట్రాక్ట్ సిబ్బంది పని చేస్తున్నారు. మార్కెట్ సెస్ ద్వారా ఏటా రూ. 250 %--% 300 కోట్ల నిధులు ఈ కమిటీకి సమకూరుతున్నాయి. ఉద్యోగుల జీతాలు, మార్కెట్‌యార్డుల, చెక్‌పోస్టుల నిర్వహణ, రిటైర్ అయిన ఉద్యోగుల పెన్షన్లకు కూడా ఈ నిధుల నుంచే ఖర్చు చేస్తున్నారు.

మార్కెట్ సెస్ ద్వారా లభించే నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా మార్కెటింగ్ శాఖ కోసమే ఖర్చు చేయాలి. వాటిని ఎట్టి పరిస్థితులలోనూ ఇతర వ్యయాలకు వెచ్చించకూడదు. అలా జరిగినప్పుడు మాత్రమే ,రైతులకు మరిన్ని సౌకర్యాలు సమకూరతాయి. మార్కెటింగ్ కమిటీల ప్రతినిధులను నేరుగా రైతుల భాగస్వామ్యంతో ఎన్నుకోవాలి. ఇది తప్పని సరి. అలా జరిగితేనే, మార్కెటింగ్ కమిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా భావించి ప్రభుత్వాలు పాలకపార్టీ వారిని నామినేట్ చేయకుండా ఉంటాయి. రైతుల పట్ల బాధ్యతాయుతంగాను, భయంతోను వ్యవహరించడం పాలకులకు అలవడుతుంది. ఇప్పటివరకూ స్థానిక వ్యాపారుల ప్రయోజనాల కోసం పని చేస్తూ ఉన్న కొంతమంది అధికారులు, ఉద్యోగులు విధిగా రైతుల కోసం పని చేసేలా కచ్చితంగా బాధ్యతతో వ్యవహరించేలా చూడాలి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో 'రైతు సమన్వయ సమితి'లను (ప్రస్తుతం వీటిని రైతుబంధు కమిటీలు అంటున్నారు) ఏర్పాటు చేసింది . వీటికి ఎటువంటి చట్టబద్ధత లేదు. పైగా అధికార పార్టీ ప్రతినిధులతో మాత్రమే ఈ కమిటీలను నింపివేశారు. ఈ కమిటీల సభ్యులకు గౌరవ వేతనం కూడా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రస్థాయిలో మాత్రం 'రైతు సమన్వయ సమితి కార్పొరేషన్'ను కంపెనీ చట్టం క్రింద రిజిస్టర్ చేశారు. అయితే గత మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో ఈ సమితులు, కార్పొరేషన్ రైతుల కోసం చేసింది ఏమీ లేదు. వీటిని రద్దు చేసి, చట్టబద్ధంగా ఏర్పడి పని చేస్తున్న సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

ముందుగా రైతులు, ఇతర గ్రామీణ ప్రజల సహకారసంఘాల అభివృద్ధి కోసం ఒక విధానపత్రాన్ని రూపొందించాలి. రైతులను, ఇతర గ్రామీణ ఉత్పత్తి దారులను, అటవీ ఉత్పత్తుల సేకరణదారులను సహకారసంఘం లోకి సమీకరించడం ఈ విధానపత్రం లక్ష్యమై ఉండాలి. వేర్వేరు సంస్థలు పోటీలు పడి ఒకే గ్రామంలో వేర్వేరు సహకారసంఘాలను ఏర్పాటు చేయకుండా, అన్ని సేవలు ఒకే సహకారసంఘం ద్వారా అందేలా ఈ విధానపత్రం మార్గదర్శనం చేయాలి. రైతుల పంటలతో పాటు, అన్ని గ్రామీణ ఉత్పత్తుల సేకరణ, నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ కోసం ఆ పత్రంలో తగిన ప్రణాళికలు రూపొందించాలి. రాష్ట్ర వాతావరణం, సాగునీరు అందుబాటు ఆధారంగా గ్రామీణ ప్రజలతో చర్చించడం ద్వారా పంటలు, ఇతర ఉత్పత్తుల ప్రణాళిక రూపొందిస్తే రాష్ట్రంలోనే అన్నీ అందుబాటులోకి వస్తాయి. దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు

అన్ని సహకారసంఘాల మధ్య సమన్వయం కోసం ఒక ఉమ్మడి వేదికను ఏర్పాటు చేయాలి. ఈ వేదికకు సంబంధించి అన్ని స్థాయిల రైతు సహకారసంఘాల ప్రతినిధులతో ఒక కమిటీని నియమించాలి. ప్రధాన కార్యదర్శి హోదా కలిగిన అధికారిని ఈ వేదికకు బాధ్యుడిగా నియమించాలి. వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, ఆహార శుద్ధి, సాంఘిక సంక్షేమ, గ్రామీణాభివృద్ధి,విద్యుత్ శాఖల అధికారులను ఈ కమిటీకి జవాబు దారీ చేయాలి.

అన్ని సహకార సంఘాలతో జిల్లాస్థాయిలో ఫెడరేషన్లు ఏర్పాటు చేయగలిగితే బాధ్యతల పంపిణీ జరిగి పనులు సాఫీగా సాగుతాయి. ఈ సహకార సంఘాల నిర్వహణకు ప్రస్తుతం గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ, నాబార్డ్ లాంటివి కొంత సహకారం అందిస్తున్నాయి. కానీ మానవ వనరులు, కార్యాలయాలు, ఆడిటింగ్, లీగల్ కాంప్లియెన్సెస్ లాంటి వాటి కోసం రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఒక ఐదు సంవత్సరాల పాటు ఇతోధిక సహాయం అందించాలి. అందుకుగాను బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. ఇలా జరిగినప్పుడు మాత్రమే ఈ సంఘాలు నిలదొక్కుకోగలుగుతాయి. ఆ తర్వాత వాటి కాళ్లపై అవి నిలబడతాయి. ఆయా ప్రాంతాలు, పంటలు, ఇతర ఉత్పత్తుల ఆధారంగా స్థానికంగా గిడ్డంగులు, శీతల గిడ్డంగులు, డ్రయ్యింగ్‌యార్డులు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడానికి పెట్టుబడులు పెట్టగలిగితే స్థానికంగా ఎక్కడికక్కడ మౌలిక సౌకర్యాలు సమకూరుతాయి. ఇప్పటికే ఉన్న వివిధ పథకాల నుంచి ఈ పెట్టుబడులను సమకూర్చుకో వచ్చు. రైతులు కూడా తమ వాటాగా కొంత తమ సంఘాల నుంచి సేకరించగలుగుతారు. వీటి నిర్వహణకు అవసరమయ్యే విద్యుత్‌ను ఉచితంగా, లేదా తక్కువ ధరలకు అందించాలి. సహకారసంఘాలు వ్యాపారం చేయడానికి అవసరమయ్యే అన్ని లైసెన్సులను వ్యవసాయ అధికారులు అవినీతికి పాల్పడ కుండా శీఘ్రగతిన ఇవ్వాలి. రైతులు ఏర్పాటు చేసుకునే ప్రాసెసింగ్ యూనిట్ల కొనుగోలుకు చెల్లించే జీఎస్టీని, ప్రభుత్వం తిరిగి రీయింబర్స్ చేయాలి. సహకారసంఘాల వ్యాపారానికి అవసరమైన మూలధనాన్ని బ్యాంకుల నుంచి రుణంగా ఇప్పించడానికి తగిన మార్గదర్శ కాలు రూపొందించాలి. స్థానికంగా ఉత్పత్తి, సేకరణ, నిలవ, ప్రాసెసింగ్ చేయగలిగితే నష్టాలు, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. వినియోగదారులు కూడా లాభపడతారు. కార్పొరేట్లపై ఆధారపడకుండా ప్రజలు

## ఘనంగా భారత మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయ్ జన్మదిన వేడుకలు



**కారంపూడి, ప్రజాపాలన :** పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో భార తీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజ్ పేయ్ 96 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు శెట్టి హనుమంతరావు మాట్లాడుతూ ప్రపంచదేశాలకు ధీటుగా భారతదేశం కూడా అన్ని రంగాల్లో ముందుకు రావడానికి సేవలందించిన కొద్ది మందిలో బిజెపి సీనియర్ నాయకుడు భారతరత్న వాజ్ పెయ్ కూడా ఒకరని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో కజ్జం ఆంజనేయులు .గౌరీ శంకర్ జానపాల్ నాయక్.. హరి. జిలానీ. తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఏకాదశి పూజలు



**చీరాల, ప్రజాపాలన :** ఏకాదశి సందర్భంగా పట్టణంలోని దేవాలయాలు శివనామస్మరణతో,భక్తుల సందర్శనతో హెూరెత్తాయి. శుక్రవారం ప్రజలు భక్తి శ్రద్ధలతో ఏకాదశి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల మదన గోపాలస్వామి ఆలయ అర్చకులు రావులపల్లి రంగాచార్యులు ఏకాదశి రోజున నియమ నిష్టలతో స్వామి వారిని పూజిస్తే మనోవాంఛలు తీరుతా యని తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజున మహాదేవుని దర్శించుకుని పూజాదికాలు నిర్వహిస్తే సకల అభీష్టాలు నెరవేరుతాయి అని ఏకాదశి వైశిష్ట్యాన్ని వివరించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**చీరాల, ప్రజాపాలన :** చీరాల కె.కె.సి.కాంప్లెక్స్‌లో అన్నాప్రగడ సుబ్రహ్మణ్యం మిత్రమండలి వారి ఆధ్వర్యంలో శుక్రవారం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. జిల్లా రిజిస్ట్రార్ కరిముల్లా ఖాన్, విశ్రాంత తాశిల్దార్ మూడమంచు వెంకటేశ్వర్లు,చీరాల సబ్ రిజిస్ట్రార్, అన్నాప్రగడ సుబ్రమణ్యం కుమారుడు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నాప్రగడ సుబ్రహ్మణ్యం ఉద్యోగానంతరం ప్రజాసేవలో అగ్రగణ్యుడిగా నిలిచారన్నారు. అనేక సాంస్కృతిక నాటకాలకు కళాకారుల జీవనానికి ధ్రువతారలా సేవలు చేసారని పేర్కొన్నారు. ఆయన పేరుతో వివిధ సేవాకార్యక్రమాలు నిర్వహిస్తుండటం చాలా అభినంద నీయం అని పేర్కొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మంత్రాలయం, ప్రజా పాలన :** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం, మాధవరం, రాంపురం, తుంగభద్ర, రచ్చుమర్రి, చెట్నహాల్లి, కాగ్గల్, కల్లుదేవకుంట, వగరూరు, సూగూరు, మాలపల్లి సింగరాజనహాల్లి, తిమ్మపురం బూదూరు, చిలకలడోణ, గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఎస్ఐ, ఎంబీ చర్చిల్లో డివిజనల్ చైర్మన్ చిన్నబాబు, మాధవరం, తుంగభద్ర పాస్టర్లు రాజన్న, యేసయ్య లు శుక్రవారం తెల్లవారుజామున నుంచి ఇంటికి తిరిగి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. "దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకై పుట్టి ఉన్నాడు. ఆయనే యేసు క్రీస్తు" అని బైబిల్ సందేశం చేశారు. సాయంత్రం అయా చర్చిలో ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా చర్చిలను చూడముచ్చట గా అలంకరణ చేశారు. క్రిస్మస్ ట్రీ, యేసు జన్మించిన పశువుల పాక, ప్రత్యేకంగా నక్షత్రాలను విద్యుత్ దీపాల తో అలంకరించిన దృశ్యం ఆకట్టుకున్నాయి. శుభ దినం ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన క్రైస్తవ ఆధ్యాత్మిక భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అయా గ్రామాల్లో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు... ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రవి, ప్రభుదాస్, ఆదాము, యిర్మియా, డానియల్, అబ్రహం, సిల్వరాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు



**కారంపూడి, ప్రజాపాలన :** పట్టణంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా భూదేవి శ్రీదేవి సమేత శ్రీచెన్నకేశవ స్వామి వారు ఈరోజు వైకుంఠ ఉత్తర ద్వారం దర్శనమిచ్చారు. ఆలయ పూజారి కోమందూరి సత్య నారాయణ చార్యులు మరియు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో తెల్లవారు జామునే స్వామి వారికి సుప్రభాత సేవ అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామి వారిని ఉత్తరద్వార దర్శనం నకు అన్ని ఏర్పాట్లు చేశారు అనంతరం ఆలయ అర్చకులు కొండూరు సత్యనారాయణ మాట్లాడుతూ పన్నెండు రాశులలో సూర్యగమనం వలన ఏర్పడే మాసాలలో ధనుర్మాసానికి చాలా విశేషమైన ప్రాశస్త్యం ఉన్నది ఈ మాసం ఎంతో పవిత్రమైనదిగా భగవదారాధనకు అనువైనదిగా కొనియాడబడుతున్నది. ధనుర్మాసం నెలరోజులు ఉషఃకాలాన (బ్రాహ్మీ ముహూర్తంలో) ఎవరైతే విష్ణువును అర్చిస్తారో వారు వెయ్యి సంవత్సరాలు పూజించిన ఫలితాన్ని పొందు తారని పురాణాలు చెబుతున్నాయి. నివేదనగా స్వామికి కట్టుపొంగలిని (పెసరపప్పు, బియ్యం ఉడికించి చేసినది) సమర్పించటం కూడా చాలా విశేషమని తెలియజేయడమై నది. అటువంటి విశిష్టమైన ధనుర్మాసంలో వచ్చే శుద్ధ ఏకాదశినే వైకుం ఠ ఏకాదశి అని అంటారు. చాంద్ర మానాన్ని అనుసరించి వైకుంఠ ఏకాదశి మార్గశిర/పుష్య మాసాలలో వస్తుంది. ఆషాఢ శుక్ల (తొలి/శయన) ఏకాదశినాడు లోక రక్షణకై యోగనిద్రను ఆరంభించిన శ్రీ మహావిష్ణువు కార్తిక శుద్ధ (ఉత్థాన) ఏకాదశితో తన యోగ నిద్రను ముగించి, గరుడ వాహనారూఢుడై తన దివ్య మంగళ విగ్రహంతో ముక్కోటి దేవతలకు దర్శనమిస్తాడు. ఇలా ముక్కోటి దేవతలు శ్రీమహావి ష్ణువుని దర్శించే సమయం కావడం వలన వైకుంఠ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి గా కూడా పిలుస్తారు. సృష్ట్యాదిలో శ్రీమహావిష్ణువు కర్ణముల నుండి మధుకైటభులనే ఇద్దరు రాక్షసులు జన్మించి బ్రహ్మని చంపవచ్చారు. దానికి ఆగ్రహించిన శ్రీమహావిష్ణువు వారితో యుద్ధం చేసి, వారి కోరిక మేరకు ధనుశ్శుద్ధ ఏకాదశి నాడు ఉత్తరద్వారం గుండా మోక్షమును ప్రసాదించాడు. బ్రహ్మాది దేవతలు శ్రీహరి చూపిన అనుగ్రహాన్ని ఉత్సవంగా అనుష్ఠించాలని తలచి ఈ ధనుశ్శుద్ధ ఏకా దశినాడు ఉత్తర ద్వారాన వేంచేసి ఉన్న భగవంతుని దర్శించిన వారు మోక్షమును పొందాలని శ్రీహరిని ప్రార్థించగా అనుగ్రహించాడు. అందువల్ల ఈ వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తర ద్వారమున వేంచేసి యున్న భగవంతుని దర్శించిన వారు తప్పక మోక్షాన్ని పొందుతారు. ఈ వైకుంఠ ఏకాదశి మోక్షమును ఇచ్చేది కనుక దీనికి "మోక్షద ఏకాదశి అనే నామాంతరం ఉన్నట్లు తెలుస్తుందని అర్చకులు తెలియజేశారు. గ్రామ ప్రజలు దేవాదాయ శాఖ వారు పాల్గొన్నారు.

# స్నేహలతది పాశవిక హత్య



**మంత్రాలయం, ప్రజా పాలన :** నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గ అధ్యక్షుడు హనుమన్న మాదిగ మాట్లాడుతూ అనంతపురం అశోక్ నగర్ కు చెందిన స్నేహలత ధర్మవరం స్టేట్ బ్యాంకు లో పొరుగు సేవల ఉద్యోగినిగా 12 రోజుల క్రిందట విధుల్లో చేరింది రోజులాగానే 22 -12 -2020 న సాయంత్రం 6 గంటలకు బ్యాంకులో విధులు ముగించుకొని బయటకు వచ్చిన స్నేహలత తిరిగి ఇంటికి చేరలేదు 6:30 గంటల సమయంలో తన తండ్రికి ఫోన్ చేసి గంటలో ఇంటికి చేరుకుంటానని చెప్పిన ఆమె 7:30 గంటలు అయిన అనంతపురం చేరకపోవడంతో రాజేష్ అనే యువకుడు గత కొంతకాలంగా స్నేహలత ను ప్రేమ పేరిట వేధిస్తుండడంతో అనుమానం వద్దారు 9:30 గంటల సమయంలో అనంతపురం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అమ్మాయి ఏమి చిన్న పిల్ల కాదు కదా వచ్చేస్తుంది లే ఉదయం రండి వెతుకుదాం అంటూ పోలీసులు సమాధానం ఇచ్చారు అయితే రాజేష్ సాయంత్రం 6:45 సమయంలో స్నేహలతను ధర్మవరం గాంధీ సర్కిల్ వద్ద తన ద్విచక్రవాహనంపై బలవంతంగా ఎక్కించుకొని అనంతపురం వెళ్లేందుకు దగ్గర ఉన్న కంది పొలం వైపు తీసుకెళ్ళాడు అక్కడ తొలుత గొంతునులిమి చంపేశారు ఆనవాళ్లు కనిపించకుండా చంపేయాలని ఉద్దేశంతో స్నేహలత సంచిలో ఉన్న కాగితాలను తీసుకుని ఆమె పొట్ట భాగంలో వేసి అంటించాడు దీంతో పొట్ట భాగమంతా పూర్తిగా కాలిపోయింది ఇది జరగక ముందే రాజేష్ ప్రేమ పేరిట వేధిస్తున్నాడని అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పలుమార్లు ఫిర్యాదు చేస్తే మీరు ఇల్లు మారితే సమస్యలు ఉండవు కదా అని వారు సలహా ఇచ్చారు తప్ప చర్యలు తీసుకోలేదు దిశ యాప్ లో ఫిర్యాదు చేసినా స్పందన లేదు ఫిర్యాదు చేసిన రాత్రి పోలీసులు టవర్ లొకేషన్ ద్వారా వెతికింటే స్నేహలతా బ్రతికేదేమో రాష్ట్రంలో ఇంత ప్రతిష్టాత్మకంగా మహిళలకు చేపడుతున్న దిశ చట్టం ఏమైంది మొన్న మల్లేశ్వరి,నేడు స్నేహలత ఈ సమాజంలో దళిత గిరిజనులకు రక్షణ లేకుండా హత్యలు మానభంగాలు, హత్యలు, వేధింపులు ఉద్యోగం చేసే వారికి ఎక్కువగా రెవెన్యూ డిపార్ట్మెంట్ లో తహసీల్దార్లు, తలారులకు, వీఆర్వోలను ఎక్కువగా వేధిస్తూ అక్రమంగా కాగితాలు లేకుండా సస్పెండ్ చేస్తే చాలా మంది ఆత్మహత్యలకు అయిన నేడు బ్యాంకు ఉద్యోగి ప్రేమించలేదని బలవంతంగా గొంతునులిమి చంపితే రాజేష్,కార్తీక్ లను అరెస్ట్ చేసి 14 రోజులు రిమాండ్ కు పంపించడం కాదు వెంటనే వీరిని ఉరిశిక్ష ఎన్కౌంటర్ చేసి ఆ కుటుంబానికి మరింత ఆసరాగా ఉండాలంటే కుటుంబంలో రెండు ఉద్యోగాలు 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతూ రాబోయే రోజుల్లో దళితులకు మరింత రక్షణగా పోలీసు బృందాన్ని ఏర్పాటు చేయాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో హనుమంతప్ప మాదిగ, రాజేష్ , వీరేశ్, శివారెడ్డి,రాజు, ప్రేమరాజు, రవి అనిల్ ,చిన్న, సల్మాన్, ప్రవీణ్, విజయ్, మరియు తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో అత్యంత ఘనంగా గీతాజయంతి, ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు





**చీరాల (ఒంగోలు) :** పేరాలలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో గీతాజయంతి, ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి విశేష అలంకరణ చేసి, భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు రావులకొల్లు వెంకటరంగాచార్యులు, సహాయ ఆలయ అర్చకస్వాములు చెన్నకృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. వ్యవస్థాపక ధర్మకర్తలు జక్కా.రమేష్, డాక్టర్ జక్కా. మోహనమురళీధరరావు ల సహకారంతో, సహకారంతో దేవాదాయ శాఖ మేనేజర్ టీవీ.శివనాగదాసు పర్యవేక్షణలో, ప్రత్యేకపూజలు, ముక్కోటి వైకుంఠఏకాదశి వేడుకలు అత్యంత కన్నుల పండుగగా జరిగాయి. కరోనా నిబంధనలు పాటిస్తూ, సామాజిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరించి భక్తులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# చింతగుంపల్లెలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు... కేక్ కటింగ్లు ఆపై మ్యూజికల్ నైట్



**చిన్నగంజాం (ఒంగోలు) :** ఏసు క్రీస్తు జన్మదిన వేడుకలను చింత పల్లి గ్రామం కుల పెద్దల ఆధ్వర్యంలో చిన్నగంజాం మండలం చింత గుంపల్లె గ్రామంలో గ్రామస్తులు అందరు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగిన అనం తరం కేక్ కటింగ్ లను నిర్వహించి గ్రామ ప్రజలు ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా దళిత ప్రజా చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు బెజ్జం విజయకుమార్ మాట్లాడుతూ క్రైస్తవులం దరూ ఐక్యమత్యంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలును తమ గ్రామ కుల పెద్దల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు అందరు ఎంతో ఐక్యతగా, శాంతి యుతంగా జరుపుకోవడం చాలా అనందం గా ఉంది అన్నారు. పండుగ సందర్భం గా సుదూర ప్రాంతాలనుండి గ్రామస్తులు అందరూ ఒకచోట చేరడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. క్రిస్మస్ జెండాను గ్రామం అంతట మేళ తాళాలతో, మ్యూజికల్ ఆర్కెస్ట్రా లతో ట్రాక్టర్ పైన ఊరేగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు కాటూరి ఆల్ఫ్రెడ్, దార ప్రాంసకాలిన్, కాటుకూరి కిషోర్, వద్దెంపూడి మెహన్రావు, కె. చార్లెస్, బెజ్జం బాబురావు, మేకల వెంకటేశ్వర్లు, ఉండ్రాళ్ళ కోటేశ్వర రావు, చెల్లా జీవన్ బాబు, కుడితి సత్యం, కాటుకూరి ఇశ్రాయేలు, పలువురు పాల్గొన్నారు.

## లక్ష్మీ నృసింహ స్వామికి బంగారు కాసుల పేరు



**వేదాద్రి -(ప్రజాపాలన) :** జగ్గయ్యపేట మండలం వేదాద్రి శ్రీ య్యోగనంద లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం స్వామి,అమ్మవార్లకు తెలంగాణ రాష్ట్రం గుడి మల్కాపురం గ్రామానికి చెందిన భక్తుడు ఆవుల వీరయ్య తండ్రి నర్సింహాయ్య దేవస్థాన సిబ్బంది ద్వారా అమ్మవారికి బంగారు కాసుల పేరు ను సమర్పించారు.ఆవుల వీరయ్య గారు భక్తుడు మాట్లాడుతూ నృసింహ స్వామి అమ్మవార్లు తన మ్నెక్కుబడి తీర్చినందుకు గాను 52 వేల విలువ చేసే పది గ్రాముల బంగారంతో 31 కాసులతో బంగారు కాసుల పేరును అందిచటం జరిగిందని,నృసింహ స్వామి అమ్మవార్లు తన కుటుంబాని చల్లగా చూడాలని ఆయన వేడుకున్నారు.

## ప్రేమ, శాంతి, దయ, కృపల ప్రతిరూపమే క్రిస్మస్



**చీరాల (ఒంగోలు) :** ప్రేమ, శాంతి, దయ, కృప ల ప్రతిరూపమే క్రిస్మస్ అని, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్ అన్నారు.స్థానిక చర్చి రోడ్డు లోని సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చిలో, క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో, ఆమంచి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతి, ప్రేమ, దయ, కృపలకు ప్రతిరూపమే క్రిస్మస్ అని, క్రీస్తు మార్గం అనుసరణీయం అని పేర్కొంటూ, చీరాల నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత చర్చి నిర్వాహకులు, ఆమంచికి సాదర స్వాగతం పలికి, ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఆమంచిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాల్లో కరోనా కొత్త స్ట్రెయిన్ కలకలం

**విజయవాడ, ప్రజాపాలన:** కృష్ణా జిల్లాల్లో కరోనా కొత్త స్ట్రెయిన్ కలకలం రేపుతోంది. బ్రిటన్ నుంచి జిల్లాకు 116 మంది వచ్చినట్టు అధికారులు గుర్తించారు. విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో 300 బెడ్లు ఏర్పాటు చేశారు. 150 కోవిడ్.. మరో 150 నాన్ -కోవిడ్ బెడ్లను ఏర్పాటు చేశారు. యూకే నుంచి వచ్చిన వారి కోసం వీటిని ఏర్పాటు చేశారు. పరీక్షల అనంతరం పరిశీలించి ప్రత్యేక విభాగాల ఏర్పాటుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్షలు నిర్వహించి క్వారంటైన్ సెంటర్లకు అధికారులు తరలిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హెచ్చరికలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించి మచిలీపట్నానికి చేరుకున్న వారి వివరాలు స్వీకరించనున్నారు. కృష్ణా జిల్లా గూడవల్లి క్వారంటైన్ సెంటర్‌తో పాటు ఈడ్పుగల్లు క్వారంటైన్ సెంటర్‌ను సైతం పున: ప్రారంభించారు.

# జూనియర్ కోసం సామాజికవర్గం లాబీయింగ్



**విజయవాడ, డిసెంబర్ 25, (ప్రజాపాలన) :** చంద్రబాబు గండర గండడు, అపర చాణక్యుడు. తనకు ఊపిరి రాజకీయం. అందుకే తాను పుట్టిన సీమ ప్రాంతాన్ని సైతం వదిలేసి కోస్తా కమ్మలతో కలసి అడుగులు వేసిన చరిత్ర బాబుది అంటారు. తెలుగుదేశం పార్టీ పుట్టినపుడు కులం వాసన ఎంత ఉందో కానీ ఎన్టీయార్ ని పదవీచ్యుతున్ని చేసినపుడు మాత్రం అది ఎంతలా ఊడల్లోకి దిగిపోయిందో లోకానికి తెలిసివచ్చింది. కేవలం పార్టీని కాపాడుకోవాలి. తమ కులానికి కేరాఫ్ గా ఉన్న టీడీపీ పుట్టె మునిగిపోతోంది అన్న భయంతోనే సొంత కులస్థులు అంతా ఏకమై పార్టీ పెట్టిన ఎన్టీయార్ ని వృద్ధాప్యంలో ఉన్నారని కూడా చూడకుండా దించేశారు. ఇక ఎన్టీయార్ కి ధీటైన నాయకుడు నాడూ నేడూ కూడా చంద్రబాబు కాదు అన్నది సొంత కులం వారికే బాగా తెలుసు. కానీ రాజకీయాల్లో బాబు నేర్పరితనం, వ్యూహాలు, ఆనాటికి బలంగా ఉన్న కాంగ్రెస్ ని ఢీ కొట్టే నైపుణ్యం అన్నీ ఉన్నాయని తెలిసే ఆయన్ని కొత్త ముఖ్యమంత్రిని చేశారు. ఆయన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వర రావు పార్టీలో మొదటి నుంచీ ఉన్నా కూడా బాబుకే ఎందుకు జై కొట్టారు అంటే అక్కడ తమ కులం లో కూడా ధీటైన నాయకుడు ఒకరు వారికి కావాలి కాబట్టి అలా చేశారు అని చెబుతారు. ఇక పాతికేళ్ళ పాటు టీడీపీ జెండాను మోసి పద్నాలుగేళ్ళ పాటు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు హయాంలో సొంత సామాజిక వర్గం కూడా చాలానే బాగుపడింది అంటారు. గత ఎన్నికల్లో చంద్రబాబు ఎపుడైతే 23 సీట్లకు పడిపోయి పరపతి పూర్తిగా పోగొట్టుకున్నారో నాటి నుంచే ఆయనకు దూరంగా కమ్మలు జరుగుతూ వచ్చారని ప్రచారం అయితే ఉంది. బాబును మహా నేతగా ఎత్తిం ది , మోసింది క్రిష్ణా గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని పలుకుబడి కలిగిన సొంత సామాజికవర్గమే. వారి అండతోనే బాబు టీడీపీలో ఎన్నో మ్యాజిక్కులు. లాజిక్కులూ చేసారు. చంద్రబాబు అమరావతి రాజధాని వెనక ఉన్నది కూడా ఆ సామాజికవర్గమేనని కూడా చెబుతారు. ఇపుడు అమరావతి కల కరుగుతోంది. జగన్ మళ్ళీ సీఎం అయ్యాడూ అంటే ఇక ఏపీలో అమరావతి అణువు కూడా ఉండదని ఆ వర్గానికి బాగా తెలుసు. అందుకే ఇపుడు తమ కులపెద్ద, మీడియా అధిపతి అయిన పెద్ద మనిషి దగ్గర బాబు సామాజికవర్గం అంతా తమ గోడు వెళ్లబోసుకున్నారని గట్టిగా ప్రచారం సాగుతోంది. బాబు సేవలు ఇక చాలునని కూడా వారు తేల్చి చెప్పేశారని భోగట్టా. తెలుగు దేశం పార్టీ బతికి బట్టకట్టాలీ అంటే జూనియర్ ఎన్టీయార్ రంగ ప్రవేశం చేయాల్సిందేనని కూడా తీర్మానించారని చెబుతున్నారు. చంద్రబాబు తన పుత్రరత్నం కోసం జూనియర్ ని దూరం పెట్టారని వారు ఆరోపించారని సమాచారం. అయితే రాజకీయాల్లో టీడీపీ వెలగాలన్నా జగన్ని ఎదుర్కోవాలన్నా కూడా జూనియర్ అయితేనే ధీటు అయిన నాయకుడు అని కూడా ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారుట. మొత్తానికి చంద్రబాబుకు నచ్చచెప్పి అయినా తెలుగుదేశం లోకి జూనియర్ వచ్చేలా చూడాలని వేడుకున్నారుట. మరి ఎన్టీయార్ ని దించి బాబుని సీఎం చేయడంతో కీలకమైన పాత్ర పోషించిన ఆ మీడియా అధిపతి అంటే బాబుకు గురువుతో సమానం. బాబు ఆయన మాట వింటారా. జూనియర్ కి పార్టీ బాధ్యతలు అప్పగిస్తారా అన్నది ఇక వేచి చూడాల్సిందే. ఒకవేళ చంద్రబాబు ధికరిస్తే ప్లాన్ బీ కూడా ఉంది అంటున్నారు. అపుడు జూనియర్ తోనే కొత్త పార్టీ పెట్టించి సొంత సామాజికవర్గం బాబుకూ ఆయన టీడీపీకి కోలుకోలేని దెబ్బ కొడుతుందని కూడా అంటున్నారు. చూడాలి మరి ఈ రాజకీయం ఏ వైపుగా సాగుతుందో.

# ఇంకా డ్రామాలతోనే రాహుల్



న్యూఢిల్లీ, డిసెంబర్ 25, (ప్రజాపాలన) : కాంగ్రెస్ అధ్యక్ష పదవికి త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఏఐసీసీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడెవరో తేల్చనున్నారు. సహజంగా తిరిగి రాహుల్ గాంధీ అధ్యక్ష పదవి చేపడతారని అందరికీ తెలిసిందే. కానీ వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇంకా డ్రామాలను వదిలిపెట్టడం లేదు. రాహుల్ తనంతట తానుగా పదవిలోకి రాలేదన్న సంకేతాలను ప్రజల్లోకి పంపేందుకు పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. రాహుల్ గాంధీ తో పాటు మరికొందరు అధ్యక్ష పదవికి పోటీలో ఉంటారని ప్రచారం చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర అపజయాన్ని చవి చూసిన తర్వాత రాహుల్ గాంధీ తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఎందరు నచ్చ చెప్పినా పదవిని స్వీకరించడానికి ఇష్టపడలేదు. దీంతో తిరిగి సోనియా గాంధీనే పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమించారు. సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో ఇప్పుడు తిరిగి కొత్త అధ్యక్షుడు ఎన్నిక కావాల్సి ఉంది. దీంతో పాటు సీనియర్ నేతలు కూడా ఇటీవల తమ లేఖలతో అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. రాహుల్ గాంధీ పదవి చేపట్టకపోవడానికి అనేక కారణాలున్నాయంటున్నారు. సీనియర్ల పెత్తనాన్ని రాహుల్ గాంధీ ఇష్టపడటం లేదు. నిర్ణయాలను తీసుకునే విషయంలో తనకు స్వేచ్ఛ లేదని రాహుల్ గాంధీ భావిస్తున్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ తల్లి సోనియా ను ఇన్ ఫ్లూయెన్స్ చేస్తుండటంతో సీనియర్ నేతలను తప్పించాలని రాహుల్ గాంధీ ఎప్పటి నుంచో భావిస్తున్నారు. ఆయన అనుకున్నట్లుగానే సీనియర్ నేతలు లేఖలు రాసి పార్టీ పట్ల అసంతృప్త వాదులుగా ముద్రపడిపోయారు. తాను స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవాలంటే సీనియర్లు పక్కకు తప్పుకోవాల్సిందేనని రాహుల్ గాంధీ కండిషన్ పెడుతున్నారు. ఈ మేరకు సీనియర్ నేతలు కూడా అంగీకరించినట్లు తెలిసింది. పార్టీ అధికారంలోకి రావాలంటే తన వ్యూహం తనకు ఉందని రాహుల్ గాంధీ చెప్పినట్లు తెలిసింది. రాహుల్ ప్రత్యేకంగా తన కోటరీతోనే ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఎట్టకేలకు సీనియర్ నేతలు అంగీకరించడంతో రాహుల్ గాంధీ అధ్యక్ష పదవిని చేపట్టేందుకు అంగీకరించినట్లు తెలిసింది.

## బెంగాల్ లో ఈ సారి ట్రయాంగిల్ ఫైట్

**కోల్‌కత్తా, డిసెంబర్ 25, (ప్రజాపాలన) :** బెంగాల్‌లో ఒకప్పుడు వెలుగువెలిగిన కమ్యూనిస్టులతో పొత్తుకు కాంగ్రెస్ సిద్ధమయ్యింది. వచ్చే ఎన్నికల్లో లెఫ్ట్ ఫ్రంట్‌తో కలిసి ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. ఇప్పటికే బీజేపీ నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్న సీఎం మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్‌కు ఇది ఓ రకంగా ఇబ్బందికరమే. రాష్ట్రంలో మొదటిసారి అధికారాన్ని చేజిక్కించుకోవటానికి బీజేపీ ప్రయత్నిస్తోంది. ఆ పార్టీను అడ్డుకోడానికి మమతా తీవ్రంగా పోరాటం చేస్తుండగా.. ఇప్పుడు లెఫ్ట్-కాంగ్రెస్ కూటమిగా ఏర్పడటం మరింత ఎదురీత తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. టీఎంసీ, బీజేపీ వ్యతిరేక ఓట్లను ఏకీకృతం చేయడానికి తోడ్పడుతుందని అంటున్నారు. కేరళలో ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న కాంగ్రెస్, వామపక్షాలు రాజకీయ వైరుధ్యాన్ని పక్కనబెట్టి బెంగాల్‌లో చేతులు కలుపుతున్నాయి. గత బెంగాల్ శాసనసభ ఎన్నికల్లో కూటమిగా పోటీ చేశాయి.. కానీ తర్వాత విభేధాలు తలెత్తడంతో వేరుపడ్డాయి. కొంతకాలంగా రాష్ట్రంలో ఇరు పార్టీలు సంయుక్తంగా కార్యక్రమాలు చేపడుతుండగా.. బెంగాల్ పీసీపీ అధ్యక్షుడు, ఎంపీ అధీర్ రంజన్ చౌదరి పొత్తులపై ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తన బలాన్ని పెంచుకోవడంతో కాంగ్రెస్ బాగా వెనుకబడిపోయింది. తృణమూల్ కోటను స్వాధీనం చేసుకోకుండా అడ్డుకోవడంలో లౌకిక పార్టీలు విఫలమయ్యాయని, బీజేపీ ప్రయత్నాలకు వామపక్షాలు వెన్నుదన్నుగా నిలిచాయని కాంగ్రెస్ గతంలో ఆరోపించింది. 2019 ఎన్నికల్లో బీజేపీకి లోపాయికారిగా వామపక్షాలు సహకరించాయనే వాదన బలంగా వినిపించింది.

## అడవుల్లా మారిన పంట పొలాలు

**విజయవాడ, డిసెంబర్ 25, (ప్రజాపాలన) :** రాజధానిలో భూమిని వినియోగించకపోవడం, సాగుచేసుకునే అవకాశమూ ఇవ్వకపోవడంతో మొత్తం ముళ్ల చెట్లు పెరిగాయి. వందల లారీలు తిరిగిన రోడ్లన్నీ ముళ్ల కంపలతో నిండిపోయాయి. ఉన్నతాధికారుల కోసం నిర్మించతలపెట్టిన భవనాల్లోనూ కొన్నిచోట్ల చెట్లు మొలిచాయి. పెద్దపెద్ద రోడ్లన్నీ మూతపడ్డాయి. ఎక్కడకక్కడ నీళ్లతో నిండిపోయి చెరువులను తలపిస్తున్నాయి. అధునాతన డంపింగ్‌యార్డులు నిర్మించినా వినియోగంలోకి రాకముందే వర్షపునీళ్లతో నిండిపోయాయి. వంద అడుగుల వెడల్పుతో వేస్తున్న రోడ్లూ ఎక్కడికక్కడ పాడైపోయాయి. మొత్తంగా రాజధాని ప్రాంతంలో జరిగిన పనంతా దుర్వినియోగం అయింది. ఇప్పుడు రోడ్లు నిర్మించాలన్నా ఆర్థిక పరిస్థితి అనుకూలించే వాతావరణం కనిపించడం లేదు. గతంలో విట్ యూనివర్శిటీ నుంచి కోర్టు భవనాలకు వెళ్లేందుకు వేసిన రోడ్డు పూర్తిగా పాడైపోయింది. వర్షాలు పడటంతో ఎక్కడక్కడ నీరు నిలిచి అవన్నీ బురదమయంగా మారాయి. కోర్టు భవనాల నుంచి శాఖమూరులో ఏర్పాటుచేసిన అంబేద్కర్ ఉద్యానవనానికి వెళ్లేదారి పూర్తిగా కంపతో నిండిపోయింది. మామూలు వ్యక్తులు అక్కడకు వెళ్లాలంటే వణుకుతూ వెళ్లాల్సినంతగా పరిస్థితి నెలకొంది. గతంలో ఫలానా రోడ్డుపై వెళితే అక్కడకు వెళ్లొచ్చు అనే గ్యారంటీ ఉండేది. ప్రస్తుతం అలాంటిదేమీ కనిపించడం లేదు. రోడ్డు నిర్మాణం పేరుతో తవ్వేసి గుంటలు వదిలేయడంతో ఎక్కడికక్కడ చిన్న చెరువులు ఏర్పడ్డాయి. గతంలో ఉన్నతాధికారుల కోసం, జడ్జిల కోసం నిర్మించతలపెట్టిన భవనాలన్నీ మధ్యలోనే ఆగిపోయాయి. పెద్దపెద్ద నిర్మాణాల కోసం వందల కోట్లతో వేసిన పునాదులు పనికిరాని విధంగా తయారయ్యాయి. వెంకటపాలెం, మందడం, నేలపాడు, ఐనవోలు, శాఖమూరు, అనంతవరం, నెక్కల్లు, బోరుపాలెం, అబ్బురాజుపాలెం, రాయపూడి పరిధిలో పొలాలన్నీ చిట్టడవులను తలపిస్తున్నాయి. ఎక్కడికక్కడ రోడ్లు క్లోజ్ అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి.

దీనిపై మంద డానికి చెందిన రైతు జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ పంటలు పండాల్సిన భూముల్లో ముళ్ల చెట్లను చూడలేకపోతున్నామని, రాజధాని వస్తుందంటే భూములు ఇచ్చామని, ఇలా జరుగుతుందని అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోరుపాలెం రైతు జె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చిన్నప్పటి నుండి తిరిగిన భూములు ఇప్పుడు ముళ్ల కంపతో కాలుపెట్టడానికి కూడా వీలు లేకుండా పోయిందని చెప్పారు. తొలి నుండీ పూలింగుకు ఇవ్వకుండా ఎదురుతిరిగిన మల్కాపురం రైతులు కూడా దున్ని సాగు చేసుకుందామంటే వీలులేని పరిస్థితి ఏర్పడింది. ముళ్ల కంప తొలగించాలంటే మనుషులతో సాధ్యం కావడం లేదు. పొక్లెయినర్లు తీసుకొచ్చి తొలగించాల్సినంత మొదళ్లు ఏర్పడ్డాయి. మూడు పంటలు పండే భూములు ఇప్పుడు ముళ్లను పండిస్తున్నాయని మందడం రైతు బి.రమేష్‌బాబు తెలిపారు. వైఎస్ఆర్‌సిపికి చెందిన ఈయన తొలి నుండి వైసిపి పక్షాన నిలబడి భూములు ఇచ్చేందుకు సిద్ధపడలేదు. ప్రభుత్వ ఒత్తిడితో చివరకు ఇచ్చేశారు. ఇప్పుడు ఎటూ కాకుండా పోవడంతో రైతుల ఆందోళనలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొంటున్నారు. ఒకప్పుడు ఆయన ఇక్కడ పెద్దరైతు. పూలింగును తీవ్రంగా వ్యతిరేకించారు. నేలపాడుకు చెందిన రైతు రామారావు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. పొలం పనులు చేసుకుని బతికేవారికి ఇప్పుడు ఏమి చేయాలో అర్థం కావడం లేదని అంటున్నారు.

## కల్యాణి డ్యాం వద్ద 36 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**చిత్తూరు డిసెంబర్ 25, (ప్రజాపాలన) :** భాకరాపేట మార్గం లో కల్యాణి డ్యాం సమీపంలో వాహనం లోకి ఎక్కించి అక్రమ రవాణా కు సిద్ధంగా ఉన్న 36 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్స్ స్వాధీనం చేసుకుంది. ఒక స్మగ్లర్ ను అరెస్ట్ చేయడంతో పాటు ఒక గూడ్స్ క్యారియర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ ఆంజనేయులు ఆదేశాల మేరకు డీఎస్పీ వెంకటయ్య ఆధ్వర్యంలో ఆర్ ఎస్ ఐ లింగాధర్, ఎఫ్ బి ఓ లు జానీ బాషా, కోదండం బృందం భాకరాపేట అడవుల్లో కూంబింగ్ చేపట్టారు. అక్కడ నుంచి కల్యాణి డ్యాం మీదుగా వస్తుండగా, తెల్లమరం అనే ప్రాంతంలో రాత్రి 2.00 గంటల సమయంలో స్మగ్లర్లు అలికిడి వినిపించింది. దీంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేశారు. పోలీసులను చూసిన దాదాపు 40 మంది స్మగ్లర్లు దుంగలు పడేసి చీకటి లో పారి పోయారు. అయితే ఒక స్మగ్లర్ ను పట్టుకో గలిగారు. సమీపంలో లోడింగ్ కు సిద్దంగా ఉన్న వాహనం కనిపించింది. వాహనం లో ఎరువులకు సంభందించిన బస్తాలు ఉన్నాయి. ఎర్రచందనం దుంగలను వాహనం లో ఎక్కించి, వాటి పైన మూటలు వేసి రవాణా చేయనున్నట్లు పట్టు బడిన స్మగ్లర్ తెలిపాడు. సమాచారం అందుకుని సంఘటన స్థలానికి చేరుకున్న డీఎస్పీ వెంకటయ్య మాట్లాడుతూ స్మగ్లర్ ను తమిళనాడు తిరువన్నామలై జిల్లా, చెంగం తాలూకా, పొంబత్తూరుకు చెందిన కుమార్ (25)గా గుర్తించినట్లు తెలిపారు. మిగిలిన స్మగ్లర్లు కోసం గాలింపు ముమ్మరం చేసినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి ఎఫ్ ఆర్ ఓ ప్రసాద్ చేరుకోగా, సిఐ సుబ్రహ్మణ్యం పరిస్థితి సమీక్షించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అరకు ఆదివాసీల పాటను ఆస్వాదించిన పవన్

**విశాఖపట్నం డిసెంబర్ 25, (ప్రజాపాలన) :** సినీ హీరో, జనసేన అధినేత పవన్ కల్యాణ్ గిరిజనులతో ఉల్లాసంగా గడిపారు. వకీల్సాబ్ సినిమా షూటింగ్ విరామంలో అరకు ఆదివాసీలతో ఆయన ముచ్చటించారు. అడవి తల్లితో ముడిపడిన తమ జీవన స్థితిగతులను వివరిస్తూ ఆంధ్ర - ఒరియాలో గిరిజనులు పాడిన పాటను పవన్ ఆస్వాదించారు. ఈ పాట వింటుంటే బిభూతిభూషణ్ బందోపాధ్యాయ రచించిన వనవాసి తనకు గుర్తుకు వస్తోందని పవన్ ట్వీట్ చేశారు. అలాగే జనసేన పోరాట యాత్రలో భాగంగా అరకు పర్యటనలో ఆదివాసీల జీవన పరిస్థితులు తనకు బాధ కలిగించాయని పవన్ పేర్కొన్నారు.

# 8 నెలల తర్వాత కేసు...25 లక్షల పెనాల్టీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 25, (ప్రజా పాలన) :** కరోనా మహమ్మారి ఏడా ది కాలంగా ప్రపంచాన్ని గడగడలాడిస్తోంది. అగ్ర రాజ్యాలు సైతం ఈ మహమ్మారి ముందు తలొంచి కుదేలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లోనూ కొన్ని చిన్న దేశాలు అద్భుత పనితీరుతో వైరస్‌ను కట్టడి చేయడంలో విజయవంతమయ్యాయి. అలాంటి దేశాల్లో తైవాన్ ఒకటి. చైనా పొరుగునే ఉన్నా.. కట్టుదిట్టమైన చర్యలతో ఆ దేశం కరోనా వైరస్‌ను కట్టడి చేయగలిగింది. దీంతో చాలా తక్కువ కేసులు నమోదయ్యాయి. తాజాగా సుమారు 8 నెలల తర్వాత కొత్తగా ఒక కేసు నమోదైంది. దీంతో తైవాన్ ప్రభుత్వం భారీ జరిమానా విధించింది. ఓ పైలట్ కారణంగా దేశంలో కొత్తగా కరోనా వైరస్ వ్యాపించిందని తైవాన్ ప్రభుత్వం గుర్తించింది. అంతేకాదు, అతడు నిబంధనలు ఉల్లంఘించడం వల్లే వైరస్ సోకిందని తెలుసుకుంది. దీంతో సదరు పైలట్ పనిచేస్తున్న విమానయాన సంస్థపై భారీ జరిమానా విధించింది. 1 మిలియన్ న్యూ తైవాన్ డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. భారత కరెన్సీలో ఇది రూ.25 లక్షలకు పైమాటే. కరోనా వైరస్‌కు పుట్టినిల్లైన చైనాకు పొరుగునే తైవాన్ ఉంది. అయితే.. ఈ వైరస్ తీవ్రతను గుర్తించి ఆ దేశం ముందుగానే మేల్కొంది. తమ దేశంలో వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. కఠిన నిబంధనలు అమలు చేసింది. దీంతో 2.38 కోట్ల జనాభాలో 700 కేసులు మాత్రమే వెలుగుచూశాయి. వరల్డో మీటర్ గణాంకాల ప్రకారం.. తైవాన్‌లో ఇప్పటివరకు 776 మందికి వైరస్ సోకింది. కొవిడ్ కారణంగా ఆ దేశంలో ఏడుగురు మరణించారు. చివరిసారిగా పాజిటివ్ కేసులు ఏప్రిల్ 12న నమోదయ్యాయి. ఆ తర్వాత ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. సుమారు 8 నెలల తర్వాత మంగళవారం (డిసెంబర్ 22) తైవాన్ ప్రభుత్వం షాకింగ్ ప్రకటన చేసింది. దేశంలో ఒక మహిళకు కరోనా వైరస్ సోకిందని ప్రకటించింది. న్యూజిలాండ్‌కు చెందిన పైలట్ ఆమె స్నేహితుడని, అతడి వల్లే ఆమెకు వైరస్ సోకిందని అధికారులు గుర్తించారు. సదరు పైలట్ ఎవరెవరిని కలిసిందీ చెప్పలేదని, కాక్‌పిట్‌లో మాస్క్ కూడా పెట్టుకోలేదని అధికారుల దర్యాప్తులో తేలింది. ఈ విషయం తెలిసిన తర్వాత ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమైంది. ఈ ఘటనపై ఆ సంస్థ ఇప్పటికే తైవాన్ ప్రజలకు క్షమాపణలు చెప్పింది. అంతేకాదు, వైరస్ వ్యాప్తికి కారణమైన ఆ పైలట్ చర్యను తీవ్రంగా పరిగణించి, ఉద్యోగం నుంచి తొలగించింది. చిన్న పొరపాటు ఎంతటి పరిస్థితికి దారి తీసిందో చూశారా..? ఇంతటి కఠిన నియమాలు అమలు చేయడం వల్లే కోట్ల మంది జనాభా ఉన్నా, 1000 లోపే పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

# రైతుల ఖాతాల్లో.. కిసాన్ సమ్మాన్ నిధులు




న్యూఢిల్లీ, డిసెంబర్ 25, ప్రజాపాలన : ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నుంచి శుక్రవారం ఉదయం దేశవ్యాప్తంగా రైతులకు నిధులు బదిలీ అయ్యాయి. పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం వందశాతం ఇచ్చే సాయాన్ని వివిధ బ్యాంకుల ద్వారా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. ఈ మేరకు రైతుల మొబైల్ ఫోన్లకు శుక్రవారం 11 గంటలకు డబ్బు జమ అయినట్లు మెసేజులు వచ్చాయి. ఈ పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో 39.17 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో సాంకేతిక సమస్యల కారణంగా సగటున 37.50 లక్షల మంది రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమవుతున్నాయి. ప్రతి ఏడాదిలో మూడు విడతలుగా, ఒక్కో విడతకు రూ.2 వేల చొప్పున, ఏడాదికి రూ.6 వేలు కేంద్ర ప్రభుత్వం ఈ పథకంలో రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఏప్రిల్-జూలై మధ్యలో మొదటి విడత, ఆగస్టు నుంచి నవంబరు మధ్యలో రెండో విడత, డిసెంబరు నుంచి మార్చి వరకు మూడో విడత చెల్లింపులు చేస్తోంది. ఈ వార్షిక సంవత్సరానికి గాను (2020-21) ఇప్పటి వరకు రెండు విడతల్లో రైతుల ఖాతాల్లో కేంద్రం డబ్బులు జమ చేసింది. ప్రధాని మోదీ ఈ పథకాన్ని 2019లో ప్రారంభించారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రధాని ఈ నిధులు అందిస్తున్నారు. ఒక్కో రైతుకు 6వేల రూపాయలు సాయం అందే ఈ పథకం కింద మూడు వాయిదాల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు. సాగు భూమి ఉన్న రైతులందరికీ ఈ పథకం కింద పెట్టుబడి సాయం అందింది. శుక్రవారం 9 కోట్ల మంది రైతులకు రూ.18,000కోట్లను బదిలీ చేశామని ప్రధాని మోదీ ప్రకటించారు.

# మితిమీరుతున్న ఖర్చులు.... తర్వాతేంటీ

**విజయవాడ, డిసెంబర్ 25 (ప్రజాపాలన) :** అదుపు తప్పిన ఖర్చు అస్తవ్యస్త పరిస్థితికి దారి తీస్తుంది. కుటుంబాలైతే అప్పుల పాలై కునారిల్లిపోతాయి. దేశాలైతే దివాళా తీసి పరపతి పుట్టక ప్రజలపై అదుపాజ్ఞలు కోల్పోతాయి. ద్రవ్యోల్బణం, విదేశాల ఆర్థిక ఆంక్షల వంటివి కొనసాగుతాయి. సంక్షోభాలు తలెత్తుతాయి. మరి దేశంలోనే రాష్ట్రాలు అవసరాలకు మించి వ్యయం చేస్తే ఆ భారం ఎవరిపై పడుతుంది. దాని నుంచి గట్టెక్కే పరిస్థితి ఏమిటనే ప్రశ్న తలెత్తుతోంది. వివిధ రాజకీయ పార్టీలు అధికారమే పరమావధిగా హామీలు గుప్పించి రుణ సంక్షోభాన్ని సృష్టిస్తున్నాయి. ఈరకమైన పరిస్థితిని నివారించేందుకే కేంద్రం అప్పులపై పరిమితిని విధిస్తూ ఎఫ్ ఆర్ బీఎం చట్టాన్ని తెచ్చింది. దాని నుంచి కూడా తెలివిగా తప్పించుకుంటూ రాష్ట్రాలు వక్రమార్గాల్లో రుణసేకరణ చేస్తున్నాయి. ఇది భవిష్యత్ తరాలపై భారంగా పరిణమించే ప్రమాదం ఎంతైనా ఉంది. శృతి మించిన సంక్షేమ పథకాలే ఈ దుస్థితికి కారణం. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఈ బాటలో పయనిస్తోందని కేంద్ర సంస్థలు అంచనా వేస్తున్నాయి. వనరులు పెరగకుండా, పెట్టుబడి వ్యయం చేయకుండా కేవలం సంక్షేమంపైనే ఫోకస్ పెట్టడంతో రానున్న కాలంలో అప్పులు చెల్లించలేక చేతులు ఎత్తేయాల్సి వస్తుందంటున్నారు నిపుణులు. ఆర్థిక అత్యయిక స్థితి వంటి వాతావరణం ఏర్పడితే పెట్టుబడులు రావు. అప్పులు పుట్టవు. ప్రజలకు ఆదాయమార్గాలు మూసుకుపోతాయి. ఇదంతా ఒక విషవలయంగా మారుతుంది. దేశంలోనే ఆర్థికంగా సంపన్నంగా ఉన్న రాష్ట్రాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒకటిగా ఉండేది. విభజన తర్వాత అవసరానికి మించి సంక్షేమ పథకాల వెల్లువ మొదలైంది. తెలంగాణకు ఆర్థికంగా వనరులు సమకూర్చి పెట్టే హైదరాబాద్ ఉండటంతో రెవిన్యూ మిగులు తో రాష్ట్రం ఏర్పా టైంది. మౌలిక వసతుల కారణంగా ఎప్పటికప్పుడు పెట్టుబడులు రావడం, ఉపాది కల్పన, ఆదాయ వనరుల పెరుగుదల సాగుతూ వస్తోంది. ఖర్చులు, సంక్షేమ పద్దు పెరిగినప్పటికీ తట్టుకోగలుగు తోంది. కానీ ఆంధ్రప్రదేశ్ కు పెట్టు బడి వ్యయం పెరగడం లేదు. మౌలి క వసతులు అంతంతమాత్రంగా ఉన్నాయి. కొత్తగా పరిశ్రమల సంఖ్య కూడా పెద్దగా లేదు. అయినప్పటికీ సంక్షేమ పద్దు పెరిగిపోతోంది. ఏపీలో ఎనభై శాతం కుటుంబాలకు ఏదో రూపంలో ప్రభుత్వ పథకాల లబ్ధి సమకూరుతోంది. ఏటా 80 వేల కోట్ల రూపాయల మేరకు సంక్షేమం పై వెచ్చించాల్సి వస్తోంది. తాజా గణాంకాల ప్రకారం ప్రభు త్వం చేస్తున్న మొత్తం వ్యయంలో 50 శాతం పైచిలుకు అప్పులు తెస్తూ ఖర్చు పెడుతోంది. ప్రభుత్వం చేస్తున్న అప్పులకు ప్రజలే పెట్టుబడిగా భావించాలి. ప్రభుత్వ బడ్జెట్ , రాష్ట్ర జాతీయోత్పత్తి, జన సంఖ్య, వారి ఆదాయాలను అంచనా వేస్తూ ఆర్థిక సంస్థలు ప్రభుత్వాలకు అప్పులి స్తుంటాయి. సర్కారులు తమ అవసరాలకు అనుగుణంగా ఏదో రూపంలో ప్రజలపై కొత్త పన్నులు వేసి ఖజానాను నింపుకుంటాయి. తాము చేసిన అప్పులను చెల్లిస్తాయి. అంటే ప్రభుత్వాలు చేస్తున్న రుణాలకు ప్రజలే పూచీకత్తుగా ఉంటారు. రుణాలు పెరిగితే భవిష్య త్తులో ప్రజలపై ఏదో రూపంలో పన్నుల భారం పెరగడం ఖాయం. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు, రోజువారీ నిర్వహణకు నిధులు లేక సతమ తమవుతోంది. అప్పులు తెచ్చుకోవడానికి అడ్డగోలు షరతులకు సైతం తల ఒగ్గుతోంది. విద్యుత్ సంస్కరణలు, పురపాలక సంస్థల్లో పన్నుల పెంపుదలకు దారి తీసే కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు ఏపీ అంగీకరించింది. దాదాపు అయి దువేల కోట్ల రూపాయల అదనపు రుణం తెచ్చుకునేందుకు కేంద్రం విధించే షరతులకు తల ఊపాల్సి వచ్చింది. పొరుగున ఉన్న తెలంగా ణ మాత్రం విద్యుత్ సంస్కరణలు, పురపాలక సంస్కరణలను తిరస్క రించింది. ప్రత్యక్షంగా ప్రజలపై పన్నుల భారం పెరుగుతుంది. రాష్ట్రప్రభుత్వాలు విద్యుత్ సంస్థలపై నియంత్రణ కోల్పోతాయని తెలంగాణ కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అటువంటి ఆర్థిక స్థితి లేకపోవడంతో దయనీయంగా మారింది. రుణాలు పెరిగి పోతే రిజర్వ్ బ్యాంక్ ఆంక్షలు విధించే అవకాశం ఉంటుంది. కేంద్ర ఆర్థిక శాఖ సైతం జోక్యం చేసుకోవ చ్చునని చెబుతున్నారు. ఇది ప్రజా స్వామ్య ప్రభుత్వానికి అప్రతిష్టే. కేంద్ర ప్రభుత్వం చేతిలో నిస్సహాయంగా మారే పరిస్థితిని చేజేతులారా కొని తెచ్చుకోవడం రాష్ట్ర ప్రభుత్వాన్ని బలహీనపరుస్తుంది. సమాఖ్య సంప్రదాయాలకూ చేటు తెస్తుందిసంక్షేమం పేరుతో ప్రభుత్వాలు ఆర్థిక నియంత్రణలకు నీళ్లు వదిలేస్తున్నాయి. ఉచితానుచితాలతో సంబంధం లేకుండా ప్రజలందరికీ ఏదో రూపంలో నిధులు పంపిణీ చేయాలని సర్కారులు కంకణం కట్టుకుంటున్నాయి. నిజానికి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటి ష్ఠంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో ప్రభు త్వంపై ఆధారపడి బతకాల్సిన దుస్థితి లో ప్రజలు లేరు. ఆర్థికంగా బలహీ నంగా ఉన్న 20శాతం ప్రజలకు మాత్రమే ప్రభుత్వ అండదండలు అవసరమనేది అంచనా. కానీ ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎనభై శాతం ప్రజలకు సంక్షేమ పథకాలు అమ లు చేస్తోంది. ఈ భారం తడిసి మోపెడవుతోంది. సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఓట్లను కురిపిస్తారనేది రాజకీయ నేతల ఆశ. కానీ అటువంటి ఉదాహరణలు రాజకీయాల్లో తక్కువ. తెలంగాణలో ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ సంక్షేమం బాగానే అమలవుతున్నప్పటికీ టీఆర్ఎస్ ను తాజా ఉప ఎన్నికలు, హైదరాబాద్ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారు. అంతెందుకు పసుపు–కుంకుమ పేరిట చంద్రబాబు సర్కారు 50 లక్షల కుటుంబాలకు పది వేల రూపాయల పైచిలుకు ఎన్నికల సమయంలో అందచేసింది. అయినా సర్కారును తిప్పికొట్టి ప్రతిపక్షంలో ఉన్న వైసీపీకి పట్టం గట్టారు. అవసరానికి మించిన సంక్షేమాన్ని అదనపు లాభంగానే ప్రజలు చూస్తారు. తమకు ప్రభుత్వం మేలు చేస్తోందని ఓట్లు వేయరు. మొత్తమ్మీద ప్రభుత్వ పనితీరు, మౌలిక వసతుల వంటి వాటిని పరిగణనలోకి తీసుకుంటారు. అర్హులైన లబ్ధిదారులు మాత్రమే ప్రభుత్వం తమకు చేస్తున్న మేలు పట్ల కృతజ్ఞతగా ఉంటారు. అపాత్ర దానంగా లబ్ధి పొందిన వారు సర్కారీ వితరణను పెద్దగా పట్టించుకోరు. ఈ విజ్ఞత ప్రభుత్వాలకు ఉండాలి. లేకపోతే రుణాంధ్రగా మారితే కొత్త అప్పులు పుట్టవు. కేంద్రం పెత్తనం పెరిగిపోతుంది. నిజమైన పేదలకు సైతం సంక్షేమ ఫలాలు అందించేందుకు నిధుల కొరత ఏర్పడుతుంది. ఎన్నికల సమయంలో ఇటువంటి విపత్కర పరిస్థితులు ఉత్పన్నమైతే మొదటికే మోసం వస్తుంది. అధికార పార్టీ అప్రమత్తం కావాల్సిన తరుణం ఆసన్నమైంది.

# కమలంలో విష్ణు మాయ...?

**విజయవాడ, డిసెంబర్ 25, (ప్రజాపాలన) :** ఏపీ బీజేపీలో చిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. భారీ ఎత్తున పుంజుకుంటామని.. వచ్చే 2024లో పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని.. ఇదే తమ ప్రధాన సంకల్పమని బీజేపీ నేతలు పదే పదే చెబుతున్నారు. అంతేకాదు.. ఏపీ ఈ మాత్రమైనా అభివృద్ధి చెందిందంటే బీజేపీ చలవేనని.. కేంద్రంలోని బీజేపీ పెద్దలు సానుకూలంగా ఉన్నారు కనుకే.. ఏపీలో ప్రజలు సుఖంగా ఉన్నారని చెబుతున్నారు. మరి ఇంత చెబుతున్నా.. ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లే నేతలు ఎక్కడ ? అనే ప్రశ్నకు మాత్రం సమాధానం లేకుండా పోయింది.ఇక, అధికారంలోకి రావాలని ఏ పార్టీకైనా.. ఉంటుంది. నేతలకైనా.. పార్టీలకైనా అధికారమే పరమావధి కనుక.. ఈ విషయంలో ఎవరినీ తప్పుపట్టాల్సిన అవసరం లేదు. అయితే ఏ పార్టీ అయినా అధికారంలోకి రావాలంటే.. క్షేత్రస్థాయిలో పార్టీ దూకుడుగా ముందుకు వెళ్లాలి. అదే సమయంలో పార్టీ తరఫున మాట్లాడే వారికి విషయం తెలిసి ఉండాలి. పార్టీ లైన్ తెలిస్తే.. దానిని పట్టుకుని రాజకీయం చేసేందుకు కూడా అవకాశం ఉంది. కానీ, బీజేపీలో ఈ లైనే క్లారిటీ లేకుండా పోయింది. కొన్ని రోజులు టీడీపీపై ఫైరవుతారు. మరికొన్ని రోజులు వైసీపీపై ఫైరవుతారు.ఏపీ బీజేపీలో ఉన్న పది మంది నాయకులది తలోదారి. పార్టీలో ఆవిర్భావం నుంచి ఉన్న వారు.. 2014 ఎన్నికల్లో వచ్చిన వారు.. 2019 ఎన్నికలకు ముందు, ఆ తర్వాత వచ్చిన వారు ఇలా గ్రూపులు ఉన్నాయి. వీరిలో కొందరు చంద్రబాబు, టీడీపీకి సపోర్టర్స్.. మరి కొందరు జగన్ అంటే చెవి కోసుకుంటారు. వీరు ఎవరికి నచ్చిన రీతిలో వారు అనుకూలంగా వ్యవహరిస్తూ ఉంటారు. దీంతో అసలు బీజేపీ వ్యూహం ఏంటో తెలియకుండా పోయింది. ఇక, పార్టీ పరంగా చూస్తే.. జిల్లాకో ప్రధాన కార్యదర్శి ఉన్నారు. అదేవిధంగా రాష్ట్ర నాయకత్వం కూడా బాగానే ఉంది. ఎటొచ్చీ.. ప్రజల్లోకి వెళ్లేవారే లేకుండా పోయారు. దీంతో.. ఇప్పుడు సదరు నాయకులు పార్టీ చీఫ్ సోము వీర్రాజును కలిసి.. సార్ మన పార్టీ స్టాండ్ ఏంటి ? ఎలా ముందుకు వెళ్లాలి ? అనే విషయాలను చర్చించాల్సిన అవసరం చాలానే ఉంది.అయితే ఇప్పుడు పార్టీలో చాలా మందికి సోమును కలిసే ఛాన్సే లేకుండా పోతోందట. పార్టీలో మరో నేత, నెంబర్ 2గా ఉన్న విష్ణువర్ధన్ రెడ్డి అనుమతి ఉంటేనే సోము అప్పాయింట్‌మెంట్ ఇస్తున్నారన్న ప్రచారం బాగా వచ్చేసింది. దీంతో సదరు నేతలు.. రాజుగారిని కలవాలంటే.. రెడ్డిగారి అనుమతి ఉండాలా ? అని పెదవి విరుస్తున్నారు. ఈ పరిణామాలతో నేతలు ఎవరికి వారు సైలెంట్ అయిపోతున్నారు. మాకెందుకు ఈ గొడవ.. వారే మాట్లాడుతున్నారు.. ఇకపైనా వారే మాట్లాడుకుంటారులే.. అని సరిపెట్టుకుంటున్నారు. దీంతో బీజేపీ ప్రజలకు చేరువ అయ్యేది ఎప్పుడు? అనే ప్రశ్నలు తలెత్తుతుండడం గమనార్హం.

# అవంతిని ఐదు గ్రామాలే ముంచేస్తాయా...

**విశాఖపట్టణం, డిసెంబర్ 25, (ప్రజాపాలన) :** వైసీపీకి విశాఖ జిల్లాలో ఏకైక మంత్రిగా అవంతి శ్రీనివాస్ ఉన్నారు. ఆయన ప్రమేయం లేకుండా అనేక కార్యక్రమాలు జరిగిపోతున్నా కూడా అవంతి మంత్రి కాబట్టి ఇటు జనాలూ అటు రాజకీయ ప్రత్యర్ధులు కూడా ఆయన వైపే వేలెత్తి చూపిస్తారు. ఇక అవంతి శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్న భీమిలీలో సమస్యలు సాకారం కాలేదంటే ఒక ఎమ్మెల్యేగా కూడా ఆయన మీద జనాలు విరుచుకుపడతారు. ఇలా ఎడాపెడా వ్యతిరేకతను అవంతి మూటకట్టుకుంటున్నారు. అవంతికి దైవ భక్తి అధికమే. కానీ ఇపుడు ఆ సింహాద్రి అప్పన్నే అవంతికి అతి పెద్ద అగ్ని పరీక్ష పెడుతున్నారు.ఇది అవంతి శ్రీనివాస్ తోనే వచ్చిన సమస్య కాదు, కానీ అవంతికి సింహాచలం భూముల విషయంలో వారసత్వంగా వచ్చిన సమస్య. పాతికేళ్ళ నాటి ఈ సమస్యను పరిష్కరించలేక ముఖ్యమంత్రులే చేతులెత్తేశారు. జగన్ కి ముందు నలుగురు ముఖ్యమంత్రులు ఈ సమస్యను దగ్గరుండి చూశారు. కానీ పరిష్కారం చూపలేకపోయారు. ఇపుడు అది జగన్ వద్దకు పంచాయతీకి వచ్చింది. ఈ పంచగ్రామాల భూ సమస్య వెనక చిక్కుముడులు కూడా ఎన్నో ఉన్నాయి. కోర్టులో కేసులు ఉన్నాయి. దాంతో దీన్ని పరిష్కరిస్తామని ఎవరైనా అంటున్నారే కానీ అయిదేళ్ల కాలం సరిపోవడంలేదు. మళ్ళీ ఎన్నికలు ఆ వెంటనే కొత్త ప్రభుత్వాలు, కమిటీలూ.. ఇలా కాలయాపనతో ఇక్కడ ప్రజలు విసిగిపోతున్నారు.సింహాచలం పంచగ్రామాల సమస్య ఇపుడు అవంతి శ్రీనివాస్ కి చికాకు పెట్టేలా ఉంది. ఇందులో కొన్ని గ్రామాలు అవంతి ప్రాతినిధ్యం వహించే భీమిలీలో ఉన్నాయి. దీంతో



లాక్కోలేక పీక్కోలేక అన్నట్లుగా మంత్రికి ఈ సమస్య పట్టి పీడిస్తోంది. ఇక తాజాగా పంచగ్రామాల సమస్య విషయమై మంత్రి చేసిన కొన్ని వ్యాఖ్యలు తెలుగుదేశానికి ఆయుధాలుగా మారుతున్నాయి. ఇక్కడ భూములు తీసుకుని ఇళ్ళు కట్టుకున్న వారిని మంత్రి అవంతి శ్రీనివాస్ ఆక్రమణ దారులు అన్నారంటూ టీడీపీ నేతలు వ్యతిరేక ప్రచారం మొదలుపెట్టేశారు. అర్హులకు న్యాయం చేస్తామని, అక్రమార్కుల భరతం పడతామని మంత్రి అనడమే ఇపుడు ముప్పు తెచ్చేలా ఉంది. టీడీపీ నేతల తీరు చూస్తూంటే అక్రమార్కులకు కూడా న్యాయం చేయమంటున్నారని వైసీపీ నేతలు రివర్స్ అటాక్ చేస్తున్నా కూడా ఈ సెగ ఇపుడు మంత్రికి నేరుగానే తగులుతోంది.పంచగ్రామాల సమస్యను పరిష్కరించిన మీదటనే మంత్రి అవంతి శ్రీనివాస్ వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగాలని బాధిత ప్రజల తరఫున తెలుగుదేశం నేతలు అల్టిమేటం జారీ చేస్తున్నారు. చేయాలంటే ఇది హై లెవెల్లో ఉంది. కోర్టుల్లో ఉంది. కమిటీలు వేసినా కూడా ప్రయోజనం కనిపించడంలేదు. దాంతో మంత్రి ఈ విషయంలో ఏం చేయలేక సతమతమవుతున్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో గెలుపు విషయం ఇపుడే డౌట్లో పెట్టేలా పంచగ్రామాల అంశాన్ని టీడీపీ హైలెట్ చేస్తోంది. మరి అవంతి శ్రీనివాస్ కి జగన్ వద్ద ఉన్న పలుకుపడి ఏంటో తెలియదు కానీ దాన్ని మొత్తంగా ఉపయోగించి అయినా బాధితులకు న్యాయం చేయకపోతే మాత్రం వచ్చే ఎన్నికల్లో జగన్ టికెట్ ఇచ్చినా భీమిలీ నుంచి పోటీ చేయడానికి అవంతికే బెదురు పుట్టవచ్చు అని అంటున్నారు.

# గండికోటకు అడగడుగునా అడ్డంకులు

**కడప, డిసెంబర్ 25, (ప్రజాపాలన) :** గండికోట పునరావాస పనులు నత్తనడకన సా...గుతున్నాయి. దశాబ్దాలు గడుస్తున్నా పునరావాస కాలనీల నిర్మాణం కొనసాగుతూనే ఉంది. గండికోటలో ఏటేటా పెరుగుతున్న నీటి నిల్వల తాకిడికి నిర్వాసిత గ్రామాలు ఒక్కొక్కటిగా ముంపుబారిన పడుతున్నాయి. ప్రభుత్వాలు మాత్రం నిర్వాసితులను ఒడ్డుకు చేర్చడంలో మీనమేషాలు లెక్కిస్తుంది. ఆస్పత్రుల, అంగన్వాడీల భవన నిర్మాణాల జాడేలేదు. రోడ్లు, రక్షిత మంచినీటి పథకాలు, విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక వసతులు మృగ్యమయ్యాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే గండికోట నిర్వాసితులకు రూ.10 లక్షల వరకు చెల్లింపులు చేస్తామని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మర్చిపోయారు. అవుకు టన్నెల్ నుంచి గండికోటకు నీటిని విడుదల చేయడంతో రోజుకు 0.5 టిఎంసిల నీరు వచ్చి చేరుతుంది. మొత్తం 24.5 టిఎంసిల మేరకు నీటిని నిల్వ చేయనున్నారు. నిర్వాసిత గ్రామాలు ఒక్కొక్కటిగా ముంపు బారినపడుతున్నాయి. జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని 9,982 కుటుంబాలు ముంపు బారిన పడిన విషయం తెలిసిందే. తాజాగా ఎంపిక చేసిన చామలూరు, యర్రగుడి, తాళ్ల ప్రొద్దుటూరు, కొండాపురం ఎస్‌సి కాలనీ, శివసాయిస్కూల్ కాలనీ, స్త్రీశక్తి భవన్ ఆర్అండ్ఆర్ కాలనీల్లో మౌలిక వసతులకు నోచుకోవడం లేదు. గండికోట నిర్వాసిత కాలనీల్లో పూర్తిస్థాయి



మౌలిక వసతులు కల్పించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కొండాపురం మండల సమీపంలోని తాళ్ల ప్రొద్దుటూరుకు సంబంధించి 2,869 మంది నిర్వాసితులకు గానూ 1104 ప్లాట్లను కేటాయించారు. దత్తాపురం సమీపంలో 80 ఎకరాల్లో కాలనీ నిర్మాణ పనులు చేపట్టింది. రామచంద్రాపురం కాలనీకి శివసాయి స్కూల్, రాఘవేంద్ర స్వామి టెంపుల్ కాలనీ, స్త్రీశక్తి భవన్ కాలనీ, కొండాపురం ఎస్‌సి కాలనీల్లో 266 ప్లాట్లను కేటాయించారు. రామచంద్రాపురం కాలనీలో పది ఇళ్లు మినహాయిస్తే మిగిలిన 261 ఇళ్ల నిర్మాణాల్లో ఎటువంటి పురోగతి లేదు. చామలూరు కాలనీలో 587 మంది నిర్వాసితులకు గానూ 204 ప్లాట్లను, యర్రగుడి కాలనీలో 525 మంది నిర్వాసితులకు గానూ 206 ప్లాట్లను కేటాయించారు. వీటిల్లో ఒక్క కాలనీలోనూ ఇప్పటికీ మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి పురోగతీ కనిపించకపోవడం గమనార్హం. రామచంద్రాపురం కాలనీ మినహాయిస్తే మిగిలిన కాలనీల్లో బేస్‌మట్టం, రూఫ్ లెవెల్ దశలకు చేరుకున్న దాఖలాల్లేవు. కిటికీలు, తలుపులు సంగతి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. కొండాపురం మండల పరిధిలోని శివసాయి స్కూల్ కాలనీ, స్త్రీశక్తి భవన్ కాలనీల్లో ఒక్క ఇంటి నిర్మాణమూ చేపట్టలేదు. తాగునీరు, విద్యుత్, పాఠశాలలు, అంగన్వాడీ భవనాలు, గ్రామ సచివాలయం, శ్మశానాలు వంటి కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయడంలో మీనమేషాలే లెక్కించడం ఆందోళన కలిగిస్తోంది.

# మళ్లీ రోజా సీన్



**విజయవాడ, డిసెంబర్ 25, (ప్రజాపాలన) :** టీడీపీ హయాంలో ఏపీ అసెంబ్లీ సమావేశాల విషయంలో రోజా ఎదుర్కొన్న ఇబ్బందుల్లాంటి సీన్లు మళ్లీ రిపీట్ కానున్నాయా..టీడీపీ ఎమ్మెల్యేలది అదే పరిస్థితి ఎదురుకాబోతుందా అన్నది ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. తొలిసారి అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ భేటీ తర్వాత ఈ డౌట్లు మరింతగా పెరిగాయి. అసెంబ్లీ కేంద్రంగా ఇప్పుడు ఏపీలో ఆసక్తికర రాజకీయం నడుస్తోంది. ప్రతిపక్ష టీడీపీ ఎమ్మెల్యేలు ప్రస్తుతం ప్రివిలేజ్ కమిటీలో విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వచ్చా యి. స్పీకర్ తమ్మినేని సీతారాంను అవమానించేలా ప్రవర్తించారంటూ అచ్చెన్నాయుడు.. సభను తప్పుదోవ పట్టించారని నిమ్మల రామానాయుడు విచారణను ఎదుర్కోనున్నారు. భేటీలో ఫిర్యాదులు పరిశీలించిన కమిటీ వీరిద్దరికీ నోటీసులు ఇవ్వాలని నిర్ణయించింది. అయితే..గతంలో ఇదే తరహాలో ప్రివిలేజ్ కమిటీ నోటీసులందుకున్న రోజా సభ నుంచి ఏడాది సస్పెండ్ అయ్యారు. ఈ విషయంలో అప్పట్లో ప్రతిప౼క్షంలో ఉన్న వైసీపీ ఎంతో పోరా డింది. కోర్టును కూడా ఆశ్రయిం చింది. అప్పట్లో ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న గొల్లపల్లి సూర్యారావు నేతృత్వంలో కమిటీ రోజాను క్షమాపణలు అడగాలని సూచించడం.. దానికి ఆమె తిరస్కరించడంతో రాజకీయం రంజుగా సాగింది. అలాగే ఇప్పుడు కూడా అదే తరహా వాతావరణం ఏపీ రాజకీయాల్లో మొదలు కానున్నాయా అన్న చర్చ సాగుతోంది.తాము సభను కించపరిచే విధంగా వ్యవహరించలేదని.. అధికార పక్ష సభ్యులే ప్రతిపక్షాన్ని టార్గెట్ చేసుకుని ఏదో రకమైన కామెంట్లు చేస్తున్నారనేది టీడీపీ చెప్పే విషయం. ప్రతిపక్షం వాదన ఎలా ఉన్నా.. ప్రస్తుతం ఏపీలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే మాత్రం అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ వేదికగా రాజకీయం రాజుకునే సూచనలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.



# 15 కేజీలు తగ్గిన మంచు హీరో.. ఇక ఫుల్ స్వింగ్



మంచు హీరో మనోజ్ వ్యక్తిగత కారణాల వల్ల కాస్త సినిమాలకు బ్రేక్ ఇచ్చాడు. ఆమద్య మనోజ్ పూర్తిగా సినిమాలను వదిలేస్తాడా అనే చర్చ కూడా జరిగింది. అలాంటి సమయంలో మంచు మనోజ్ అహం బ్రహ్మాస్మి అనే సినిమాను ప్రకటించాడు. షూటింగ్ లకు దూరంగా ఉండటం ఇతర ఏవో కారణాల వల్ల వర్కౌట్ లకు దూరంగా ఉండటం వల్ల మంచు మనోజ్ బరువు బాగా పెరిగాడు. హెవీ వెయిట్ తో హీరోగా నటించడం కష్టం.. దానికి తోడు ఎబ్బెట్టుగా కనిపించే అవకాశం ఉంటుంది. అందుకే మంచు మనోజ్ ఆయుర్వేదిక్ ఫుడ్ ను తీసుకుంటూ ఎక్కువ శారీరక శ్రమ పడి ఏకంగా 15 కేజీల బరువు తగ్గాడు. ఆయన బరువు తగ్గి సన్నగా అయిన పొటో సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. మంచు మనోజ్ కెరీర్ లో మళ్లీ బిజీ అవ్వబోతున్నాడు. ఇప్పటికే అహం బ్రహ్మాస్మి సినిమాను చేసేందుకు కమిట్ అయిన ఈ హీరో మరో రెండు సినిమాలను కూడా లైన్ లో పెడుతున్నాడు. అన్ని అనుకున్నట్లుగా జరిగితే 2021లో రెండు లేదా మూడు సినిమాలను మంచు అభిమానులకు మనోజ్ ఇచ్చే అవకాశం ఉన్నట్లుగా సమాచారం అందుతోంది. మంచు మనోజ్ బరువు తగ్గడంతో పాటు వరుసగా సినిమాలకు కమిట్ అవుతున్న నేపథ్యంలో ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జీవితంలో కొన్ని సంఘటనలు జరిగితే వాటినే పట్టుకుని ఉండటం కంటే ఇలా మనోజ్ మాదిరిగా ఫుల్ స్వింగ్ లో పని చేసుకుంటూ ముందుకు వెళ్తే దాని నుండి బయట పడవచ్చు అంటున్నారు. ఈ విషయంలో మంచు మనోజ్ ను అంతా ఆదర్శంగా తీసుకోవాలంటున్నారు. బరువు తగ్గి స్లిమ్ లుక్ లో ఆకట్టుకుంటున్న మంచు మనోజ్ హీరోగా కూడా సక్సెస్ అవ్వాలని ఆశిద్దాం.

# టాలీవుడ్ సెలబ్రెటీల క్రిస్మస్ వేడుకలు



ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అంబరాన్ని తాకాయి. మన దేశంలో కూడా మతాలకు అతీతంగా క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకుంటున్నారు. సాదారణంగా సెలబ్రెటీలు అంతా కూడా క్రిస్మస్ వేడుకల్లో ప్రత్యేకంగా పాల్గొంటూ ఉంటారు. ఎక్కువ శాతం సెలబ్రెటీలు క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేయడంతో పాటు స్నేహితులతో క్రిస్మస్ పార్టీని కూడా చేసుకుంటారు. ఈ ఏడాది కూడా టాలీవుడ్ ప్రముఖులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. చిరంజీవి తన స్టైలిష్ లుక్ తో క్రిస్మస్ ట్రీ వద్ద ఫోజ్ ఇచ్చి అందరి దృష్టిని ఆకర్షించారు. సూపర్ స్టార్ మహేష్ బాబు పిల్లలు ఇద్దరు కూడా క్రిస్మస్ ట్రీ వద్ద ఫొటోకు ఫోజ్ ఇచ్చారు.

ఇక యంగ్ హీరో సుధీర్ బాబు ఏకంగా తన కండలు తిరిగిన బాడీకి వెనుక వైపున క్రిస్మస్ ట్రీ డ్రా చేయించుకున్నాడు. మెగా కుర్ర హీరోలు ఇతర మెగా ఫ్యామిలీ అంతా కలిసి క్రిస్మస్ వేడుకను వైభవంగా జరుపుకున్నారు. అందుకు సంబంధించిన ఫొటోల ను కూడా షేర్ చేశారు. ఇక కొత్త జంట నిశ్చయ్ కూడా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఇంకా టాలీవుడ్ కు చెందిన హీరోయిన్స్ స్టార్స్ పలువురు క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు.

# టక్ చేసుకుని బరిలో దిగిన జగదీష్ నాయుడు..!




నేచురల్ స్టార్ నాని - దర్శకుడు శివ నిర్వాణ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఫ్యామిలీ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'టక్ జగదీష్'. నాని నటిస్తున్న ఈ 26వ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి - హరీష్ పెద్ది సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో నాని కి జోడీగా రీతూ వర్మ - ఐశ్వర్యా రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. క్రిష్మస్ కానుకగా ఈ సినిమా ఫస్ట్ లుక్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించడంతో అందరిలో క్యూరియాసిటీ మొదలైంది. ఈ క్రమంలో తాజాగా 'టక్ జగదీష్' ఫస్ట్ లుక్ పోస్టర్ ని చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'టక్ జగదీష్' టైటిల్ పోస్టర్ ని లో టక్ చేసుకుని నిలబడిన నాని బ్యాక్ సైడ్ లుక్ ని చూపించిన మేకర్స్.. ఫస్ట్ లుక్ లో నీట్ గా టక్ చేసుకుని కూర్చున్న నాని ని చూపించారు. ఇందులో నాని ఫార్మల్ డ్రెస్ లో క్లాస్ గా కనిపిస్తూ లుక్ పరంగా కంప్లీట్ ఆపోజిట్ లో మాస్ గా కనిపిస్తున్నాడు. అరిటాకులో భోజనం చేయడానికి కూర్చున్న మన టక్ జగదీష్.. వెనుక నుంచి కత్తి తీస్తూ కోపంగా చూస్తూ ఉన్నాడు. సింగిల్ పోస్టర్ లో నాని అటు క్లాస్ ని ఇటు మాస్ ని చూపించి ఫ్యాన్స్ ని ఖుషీ చేశాడు. 'నిన్నుకోరి' వంటి బ్లాక్ బస్టర్ హిట్ సినిమా తర్వాత నాని - శివ నిర్వాణ కాంబోలో మరో సూపర్ హిట్ రాబోతోందని ఫస్ట్ లుక్ చూస్తే అర్థం అవుతోంది. ఈ సందర్భంగా 'టక్ జగదీష్' చిత్రాన్ని 2021 ఏప్రిల్ నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. థమన్ సంగీతం సమకూరుస్తున్నారు. ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేస్తుండగా.. ప్రవీణ్ పూడి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. ఇందులో నాజర్ - డేనియల్ బాలాజీ - ప్రియదర్శి - తిరువీర్ - రోహిణి - ప్రవీణ్ తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం హైదరాబాద్ లో షూటింగ్ జరుపుకుంటోంది.

# బాత్రూంకు వెళ్తున్నా వెంటాడుతూనే ఉంది



సవ్యసాచి.. మిస్టర్ మజ్ను సినిమాల్లో అక్కినేని హీరోలతో నటించిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్ ఇస్మార్ట్ శంకర్ సినిమాతో మొదటి కమర్షియల్ సక్సెస్ ను దక్కించుకుంది. ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తన సినిమాలకు సంబంధించిన విషయాలతో పాటు తన వ్యక్తిగత ఫొటోలు అలవాటు తన పెట్స్ కు సంబంధించిన వీడియోలను కూడా షేర్ చేస్తూ ఉంటుంది. నిధి అగర్వాల్ ఇటీవల తన పెట్ డాగ్ తో తనకు ఉన్న అనుబంధం గురించి షేర్ చేసింది. తన పెట్ డాగ్ బాత్ రూంకు కూడా వెళ్లకుండా అడ్డు పడుతుంది. నేను బాత్ రూంకు వెళ్తున్న సమయంలో చాలా దీనంగా నన్ను చూస్తూ ఉంది. బాత్ రూం డోర్ వద్ద ధీనంగా ఉన్న ఆ పెట్ డాగ్ వీడియోను నిధి షేర్ చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ వీడియో వైరల్ అవుతుంది. నిధి అగర్వాల్ అంతటి అందగత్తెను ఆ పెట్ వదిలి ఉండలేక పోతుంది. అందుకే ఫాలో అవుతూనే ఉందని కొందరు కామెంట్స్ చేస్తే.. మిమ్ములను వదిలి ఒక్క క్షణం కూడా ఉండలేక పోతుందని మరి కొందరు అంటున్నారు. కొందరు ఫన్నీగా దానికి ఒక తోడు చూడండి మీ వెంట పడదు అంటూ మరి కొందరు కామెంట్ చేస్తున్నారు.

# కోబ్రా: విక్రమ్ షాకింగ్ లుక్!



సినిమా కోసం ప్రాణం పెట్టే నటులలో తమిళ హీరో విక్రమ్ ముందు వరుసలో ఉంటాడు. అభిమానులకు థ్రిల్లింగ్ అనుభవాన్ని అందించేందుకు, విభిన్న గెటప్‌లలో కనిపించేందుకు విక్రమ్ ఎప్పుడు సిద్ధంగా ఉంటాడు. ఇప్పటికే ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో కనిపించిన విక్రమ్ నటిస్తున్న తాజా చిత్రం కోబ్రా. ఆర్.అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విక్రమ్ 20కి పైగా విభిన్న గెటప్‌ల్లో కనిపించబోతున్నాడట. క్రిస్మస్ సందర్భంగా కోబ్రా నుంచి విక్రమ్‌కు సంబంధించిన మరో లుక్‌ని చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో విక్రమ్ షాకింగ్ లుక్‌లో కనిపించాడు. అతని సగం మెదడులో ఎన్నో అంకెలు, సమస్యలు ఉన్నట్లు చూపించారు. ప్రతీ సమస్యకు ఓ మ్యాథమెటికల్ సొల్యూషన్' ఉంటుందని పేర్కొన్నారు. ఈ సినిమాలో ప్రముఖ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ కూడా ఓ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

# చిన్నారి అభిమానికి బన్నీ సర్‌ప్రైజ్



నేటి తరం అగ్ర కథానాయకుల్లో ఒకరైన స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్ క్రిస్మస్, ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఓ చిన్నారి అభిమాని కోరికను నేరవేర్చి సర్ ప్రైజ్ ఇచ్చారు. ఇప్పుడు ఆ వీడియెా సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. వివరాల్లోకెళ్తే హైదరాబాద్‌లోని ఓ అనాథ ఆశ్రమంలో అల్లు అర్జున్ అభిమాని అయిన ఓ పిల్లాడున్నాడు. తనకు బన్నీ ఆటోగ్రాఫ్ తీసుకోవాలని కోరిక. విషయాన్ని తెలుసుకున్న బన్నీ చిన్నారి అభిమానికి సర్‌ప్రైజ్ ఇచ్చారు. తనయుడు అల్లు అయాన్ ద్వారా సదరు చిన్నారి అభిమానికి తన ఆటోగ్రాఫ్‌ను పంపడమే కాకుండా.. అక్కడున్న మిగతా పిల్లలందరికీ కూడా బహుమతులను పంపి సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఆ చిన్నారి అభిమాని బన్నీ నుండి వచ్చిన ఈ సర్ ప్రైజ్ చూసి ఎంతో సంతోషించాడు.

# చూపులనే కాదు.. ఎద పరువాలను కూడా ఎరగా వేస్తోందీ భామ..!!



తెలుగు సినీ ప్రియులకు పెద్దగా పరిచయం లేని బాలీవుడ్ భామ ఐషా శర్మ. రాంచరణ్ సరసన చిరుత సినిమాలో ఆడిపాడిన హీరోయిన్ నేహా శర్మ చెల్లెలే ఈ ఐషా శర్మ. అమ్మడికి మోడలింగ్ అంటే పిచ్చి. అందుకే మోడలింగ్ ద్వారానే అవకాశాలు పొందుతూ బాలీవుడ్ ఇండస్ట్రీలో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. గతేడాది విడుదలైన సత్యమేవ జయతే' సినిమా ద్వారా బాలీవుడ్ సిల్వర్ స్క్రీన్ పై అడుగు పెట్టిన అమ్మడు.. తర్వాత అవకాశాలు రాక మోడలింగ్ లోనే కొనసాగుతోంది. అయితే ఇటీవలే ఒక స్టార్ హీరో సరసన సైడ్ హీరోయిన్ గా అవకాశం ఇస్తే అమ్మడు ఒప్పుకోలేదట. కానీ మోడలింగ్ మాత్రం వదిలిపెట్టలేదు ఈ వయ్యారి. గతంలో రామ్ సరసన అవకాశం మిస్ చేసుకోవడమే గాక పూరీ డైరెక్షన్ లో వచ్చిన 'రోగ్' మూవీ కూడా వదులుకుందట. ఇక సోషల్ మీడియాలో ఐషాకి ఫ్యాన్ ఫాలోయింగ్ మాములుగా లేదు. నెటిజన్లను తన గ్లామరస్ లుక్స్ షేప్ లతో ఓ రేంజిలో అలరిస్తుంది. ఇంస్టాగ్రామ్ వేదికగా ఫొటోస్ షేర్ చేస్తూ రచ్చ చేస్తున్న ఐషా.. అభిమానులను మాత్రం తన అందాలతో ఆకట్టుకుంటుంది. తాజాగా అమ్మడు పోస్ట్ చేసిన చిలిపి లుక్స్ పిక్ ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. ఫోటో చూస్తేనే అర్థమవుతుంది ఐషాకి మేకప్ వేసుకోలేదని.. ఎక్కువగా అలంకరణ చేసుకోవడం ఈ భామకు నచ్చదట. ప్రస్తుతం ఇండియన్ హాట్ మోడల్స్ లో ఒకరిగా ఐషా పేరు పొందుతోంది. కొత్త పోజులో తన అందమైన కంటి చూపు బాణాలతో పాటు ఎద పొంగులను కూడా అభిమానులకు విందు చేస్తోంది. ఇలాంటి ఫోటో షూట్స్ పోజులు ఐషాకి కొత్తేమి కాదు. ఇప్పటికే బికినీ ఫొటోస్ లో పిచ్చెక్కించిన ఐషా ఈ ఫోటోలో మాత్రం కుర్రకారుకు కావాల్సిన అందాలను ఎరగా వేసింది. తన అందంతో చూసిన వారందరిని కట్టిపడేస్తుంది ఈ భామ. అవకాశం వస్తే మాత్రం రెచ్చిపోయేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు అభిమానులు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com